
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
24 జూలై 2026



## ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి: కలెక్టర్ ప్రియాంక

**నారాయణపేట జిల్లా బ్యూరో జూలై 23(జనంసాక్షి):** ఎల్ నినో వాతావరణ పరిస్థితులలో రైతులు వ్యవసాయ ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కలిగి ఉండాలని ఆమేరకు పంటలు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అన్నారు.గురువారం నారాయణపేట జిల్లా కేంద్రం స్కిల్ డెవల ప్మెంట్ సెంటర్ లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎల్ నినో వాతావరణ పరిస్థితులపై రైతులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ ద్వారా తయారు చేయబడ్డ ఎల్ నినో నేపథ్యంలో పంటల ప్రణాళికలు పుస్తకాన్నీ ఆవిష్క రించడం జరిగింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం కారణంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతలు, వర్షాల పంపిణీలో అసమానతలు ఏర్పడే అవకాశం ఉందనీ. ఈ పరిస్థితుల్లో ప్రతి రైతు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేపట్టడం అవసరం అన్నారు.

**రైతులకు సూచనలు...**

వాతావరణ శాఖ విడుదల చేసే అంచనాలను ఎప్పటికప్పుడు గమనించి వ్యవసాయ పనులను ప్రణాళికా




బద్ధంగా నిర్వహించాలని తెలిపారు. ఆలస్యంగా వర్షాలు వచ్చినట్లయితే తక్కువ కాలవ్యవధి గల మరియు కరువు తట్టుకునే పంట రకాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్‌కి రైతులు తెలియ చేయడం జరిగింది. వారి సమస్యలు విని, సమస్యలు పరిష్కరిస్తాం అని రైతులకు తెలియచేయడం జరిగింది

మిగతా 11లో...

## ఏపీకే ఫైల్స్, తెలియని వెబ్సైట్లతో జాగ్రత్తగా ఉండాలి

- **జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత**




**నారాయణపేట జిల్లా బ్యూరో జూలై 23(జనంసాక్షి):** ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు నూతన పద్ధతులను ఉపయోగించి ప్రజలను మోసగిస్తున్న సందర్భంలో నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రజలందరికీ అవగాహన, అప్రమత్తతతోనే సైబర్ నేరాలను అడ్డుకోగలమని ఒక ప్రకటన తెలియజేశారు. ప్రస్తుతం సమాజంలో ఇన్వె స్ట్మెంట్ ఫ్రాడ్లు, స్టాక్ మార్కెటింగ్ అంటూ లాభాలు చూపిస్తామంటూ ప్రైవేటు వ్యక్తులు చేస్తున్న మోసాలు సామాన్య ప్రజలకు తెలియాలని అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అదేవిధంగా వాట్సా ప్ నందు టెలిగ్రామ్ నందు సోషల్ మీడియాలలో ఏపీకే ఫైల్స్ రావడం వాటి ద్వారా మొబైల్ కంట్రోల్ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లడం లాంటి సంభవిస్తుందని వాటిని అడ్డుకోవడానికి అప్రమత్తత ప్రధానాస్త్రంగా ఉంటుందని తెలిపారు. ఒకవేళ మోసగాళ్ల చేత మోసపోయినట్లయితే వెంటనే (గోల్డెన్ హవర్) లో జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయడం మొదటి కర్తవ్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ముఖ్యంగా సైబర్‌క్రైమ్ నేరస్తులు వినియోగిస్తున్న నూతన పద్ధతులు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, యూపీఐ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, నకిలీ వెబ్సైట్లు, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ లాంటిది జరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ ముఖ్యంగా యువత మాయ మాటలకు నమ్మి మోసపోకుండా ఉండాలని తెలిపారు. సైబర్‌క్రైమ్ నేరగాళ్లు వినియోగిస్తున్న పద్ధతిని తెలియజేస్తూ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు ముఖ్యంగా డబ్బులను వారి సొంత వెబ్సైట్ ల నందు ఇన్వెస్ట్మెంట్ చేసిన దానికన్నా ఎక్కువగా చూపిస్తారని ఒకవేళ డబ్బులను తీయాలి అనుకుంటే రాకుండా ఉంటాయని తెలియచేశారు. జిల్లా పరిధిలో ప్రజలకు సైబర్ నేరాల పైన విస్తృతంగా నిర్వహించాలని పోలీసు అధికారులకు ఎస్పీ తెలిపారు.

## జవహర్ నవోదయకు ఈనెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలి

- **జిల్లా కలెక్టర్ ప్రియాంక**

నారాయణపేట జిల్లా బ్యూరో జూలై 23(జనంసాక్షి):ప్రతిభావంతులైన గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయాలలో 2027-28 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష కు అర్హులైన విద్యార్థులు సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ కు చివరి తేదీ జూలై 31,2026 కాగా, ప్రవేశ పరీక్ష నవంబర్ 28, 2026 శనివారం నిర్వహించనున్నట్లు తెలిపారు.అర్హతలు 2026-27 విద్యా సంవత్సరంలో నారాయణ పేట జిల్లాలోని ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. అభ్యర్థులు 01-05-2015 నుండి 31-07-2017 మధ్య జన్మించి ఉండాల న్నారు. 3వ, 4వ తరగ తులను ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో పూర్తిచేసి ఉండాలని పేర్కొన్నారు. జవహర్ నవోదయ విద్యాలయాలు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రతిష్టాత్మక నివాస పాఠశాలలని, 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు



పూర్తిగా ఉచిత విద్య అందిస్తాయని తెలిపారు. విద్యార్థులకు వసతి, భోజనం,పాఠ్యపు స్తకాలు, యూనిఫాం తదితర సౌకర్యాలన్నీ ఉచితంగా కల్పించబడతా యని, సీబీఎస్ఈ విధానంలో ఆంగ్ల మాధ్యమం ద్వారా బోధన జరుగుతుందని వివరించారు.

మిగతా 11లో..

## ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలు ఈ దేశ ప్రజల కోసం ప్రాణత్యాగాలు చేశారు

- **బీజేపీలో ఎవరైనా దేశం కోసం ప్రాణాలు ఆర్పించారా..?**
- **టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



**సంగారెడ్డి జులై 23 (జనంసాక్షి):** దేశ ప్రజల కోసం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ప్రాణ త్యాగాలు చేశారని...మరి బీజేపీలో ఎవరైనా దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారున్నారా అని ప్రశ్నించారు. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. నీట్ పేపర్ లీకేజీపై కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు చేస్తున్న ఆందోళనలకు మద్దతుగా సంగారెడ్డిలో వెయ్యి మంది కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి జగ్గారెడ్డి పాదయాత్ర గురువారం . ఈ పాదయాత్రలో అందరూ బ్లాక్ టీషర్టులు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

నీట్ పేపర్ లీకేజితో లక్షల మంది విద్యార్థులు నష్టపోయారన్నారు. ఎగ్జామ్ రాసిన పిల్లల తల్లిదండ్రులకు ఆ బాధ తెలుసని..బీజేపీ పార్టీ నేతల పిల్లలు నీట్ ఎగ్జామ్ రాయలేదేమో..అందుకే వారికి ఆ బాధ కలగడం లేదని విమర్శించారు. సంగారెడ్డిలో ఓ స్టూడెంట్ కి నీట్ ఎగ్జామ్ లో మొదటిసారి 444 మార్కులు వస్తే రెండో సారి రాస్తే 386 మార్కులు వచ్చాయన్నారు. రెండో సారి వచ్చిన ఫలితాలతో ఆ అమ్మాయి నీట్ కి క్వాలిఫై కాలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. దీనికి బాధ్యత ఎవరు వహిస్తారో ప్రధాని మోడీ సమాధానం చెప్పాలిని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. ఇదే అంశంపై జంతర్ మంతర్ దగ్గర విద్యార్థులు ఆందోళన చేస్తే లాఠీలతో చావబాదారని...అందుకే కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు ప్రధాని ఇంటిని ముట్టడించారన్నారు. అసలు ప్రధాని పదవి గాంధీ కుటుంబం నుంచే పుట్టిందని..

అలాంటిది ప్రధాని పదవి వద్దనుకొని వేరే వాళ్ళని ప్రధాని చేసిన ఘనత సోనియాగాంధీకి దక్కుతుందని చెప్పారు. రాహుల్ గాంధీ కుటుంబం దేశ ప్రజల కోసం కోసం ప్రాణాలు ఆర్పించిందని.. మరి బీజేపీ పార్టీ నుంచి దేశం కోసం ప్రాణాలు అర్పించిన నేతలు ఎవరైనా ఉంటే చెప్పాలంటూ బిజేపి నేతలకు సవాల్ విసిరారు. రాహుల్ గాంధీ చేసే పోరాటం సరైందని..ఆయన పదవుల కోసం పాకులాడే వ్యక్తి కాదన్నారు. రాహుల్ గాంధీ, విద్యార్థులకు మద్దతుగా న్యాయం కోసం పోరాడుతుంటే ప్రధాని, బీజేపీ నేతలు స్పందించకపోవడం సిగ్గు చేటని విమర్శించారు. రాహుల్ గాంధీది ఇచ్చే గుణం అయితే బిజేపి పార్టీది తీసుకునే గుణమన్నారు. మోడీ వేరే వారికి ప్రధాని పదవి ఆఫర్ ఇస్తే వందల మంది క్యూలో ఉంటారని. నీట్ పేపర్ లీకేజీపై ప్రధాని మోడీ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని..విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఉద్యమం ఇంతటితో ఆగదని..రోజుకో రీతిలో నిరసన చేపడుతామని అన్నారు జగ్గారెడ్డి.

## ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలి: డీఎస్పీ నల్లపు లింగయ్య








**మాగనూర్, జూలై 23(జనంసాక్షి):** పోలీసు ఉద్యోగం అత్యంత బాధ్యతాయుతమైనదని, ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది ప్రజల విశ్వాసాన్ని చూరగొనే విధంగా విధులు నిర్వహిస్తూ, బాధితులకు సత్వర, పారదర్శక సేవలు అందించాలని నారాయణపేట డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు.వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం రోజు మాగనూర్ పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ నల్లపు లింగయ్య తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ సీఐ రామ్‌లాల్, మాగనూర్ ఎస్సై అశోక్ బాబు పూల మొక్కను అందజేసి డీఎస్పీకి స్వాగతం పలికారు.ఈ తనిఖీలో భాగంగా డీఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, స్టేషన్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం స్టేషన్‌లోని వివిధ రికార్డులు, జనరల్ డైరీ, పెండింగ్ కేసులు, కేసుల దర్యాప్తు పురోగతి, సీజ్ ప్రాపర్టీ, ఆయుధాల నిర్వహణ, సిబ్బంది పనితీరు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.

అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమైన డీఎస్పీ, ప్రజల ఫిర్యాదులను వేగంగా స్వీకరించి, చట్టబద్ధంగా,పారదర్శకంగా పరిష్కరించాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుతో మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించి పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా పనిచేయాలని అన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు, నేరాల నియంత్రణ విషయంలో ఎలాంటి రాజీ పడకుండా కఠినంగా వ్యవహరించాలని, కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.శాంతిభద్రతల పరిరక్షణలో ఆధునిక విధానాలను అమలు చేస్తూ, నేరాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరూ యూనిఫామ్‌ను నిబంధనలకు అనుగుణంగా ధరించి, నీట్ టర్నౌట్, క్రమశిక్షణ, సమయపాలనను పాటించాలని, ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. సిబ్బందికి విధి నిర్వహణలో లేదా వ్యక్తిగతంగా ఎదురయ్యే సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువస్తే, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా డీఎస్పీ నల్లపు లింగయ్య పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని సూచించారు. ఈ తనిఖీలో మక్తల్ సీఐ రామ్‌లాల్, మాగనూర్ ఎస్సై అశోక్ బాబు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులపై లాఠీచార్జ్ దారుణం



- ప్రశ్నించే గొంతుకలను అణచొద్దు
- నీట్ లీకేజీపై పార్లమెంట్‌లో చర్చ జరపాలి
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి
- కంటారెడ్డి తిరుపతిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెదక్

**మెదక్, జులై 23 (జనంసాక్షి):** ఢిల్లీలో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని కంటారెడ్డి తిరుపతి రెడ్డి అన్నారు. ఈ ఘటనను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం కల్పించిందని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యలను వినాలే తప్ప, బలప్రయోగంతో నిరసనలను అణచివేయకూడదని సూచించారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, పార్లమెంట్‌లో విద్యార్థుల సమస్యలు, నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర చర్చ నిర్వహించాలని కోరారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో విద్యార్థుల ఆందోళన సందర్భంగా జరిగిన ఘటనలపై న్యాయ విచారణ జరిపించాలని నీట్ పేపర్ లీకేజీ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు తగిన పరిహారం అందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశ వ్యాప్తంగా పారదర్శక పరీక్షా విధానాన్ని అమలు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కోరారు.

# కొన్నేండ్లకే ధ్వంసమైన కొత్త దొమ్మాట రోడ్డు

- ప్రయాణికుల ఇబ్బందులు.. పట్టించుకోని అధికారులు
- మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తుల డిమాండ్



**చేర్యాల, జులై 23(జనంసాక్షి):** రోడ్డు వేసిన కొన్ని సంవత్సరాలకే కొత్త దొమ్మాట రోడ్డు ప్రస్తుతం పూర్తిగా ధ్వంసమైంది. గుంతలు, విరిగిన తారుతో రోడ్డు అధ్వాన్నంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనదారులు ప్రతిరోజూ ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో గుంతల్లో నీరు నిలవడంతో ప్రమాదాలు మరింత పెరిగాయి. బస్సులు, ఆటోలు, బైక్‌లు నడపడం కష్టంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి వేసిన రోడ్డు ఇంత త్వరగా పాడవడం పట్ల గ్రామస్తులు అధికారుల నిర్లక్ష్యాన్ని తప్పుబట్టారు. నాసిరకం పనులే ఇందుకు కారణమని ఆరోపించారు.

**అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలి: వాహనదారుడు శెట్టే శ్రీకాంత్**

వెంటనే ఆర్ అండ్ బీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డును పునరుద్ధరించాలని, శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# ఓటర్ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య



**రాయికోడు, జులై 23,(జనంసాక్షి):** ఓటర్ సర్వేను ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా వేగవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య స్పష్టం చేశారు. గురువారం రాయికోడులో వివిధ గ్రామాల బిఎల్‌ఓలు సూపర్‌వైజర్లతో ఓటర్ సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ఓటర్ సర్వేను ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా, ఖచ్చితత్వంతో, వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ,కొత్త ఓటర్ల నమోదు,ఓటర్ల వివరాల్లో మార్పులు,తొలగింపుల ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని తెలిపారు. ప్రతి బిఎల్‌ఓ, సూపర్‌వైజర్ సమన్వయంతో పనిచేసి ఓటర్ సర్వేను విజయవంతం పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ కేదారనాథ్ పాటిల్, మండల పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, వీరభద్రేశ్వర టెంపుల్ చైర్మన్ సతీష్ కులకర్ణి, ఏఎంసీ వైస్ చైర్మన్ వినయ్, సర్పంచ్ చరణ్‌కుమార్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ మహంకాళి, మాజీ యువత అధ్యక్షులు ప్రభాకర్, నాయకులు సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**శివ్వంపేట, జులై 23 (జనంసాక్షి):** ఈ నెల 24 ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మనోహరాబాద్ మండల కేంద్రం సమీపంలో ఉన్నటువంటి 132 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నెలకొన్న మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని శివ్వంపేట మండల విద్యుత్ శాఖ ఏఈ నరేందర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ అంతరాయానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. మనోహరాబాద్ 132 విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని చండీ గోమారం, సికింద్లాపూర్, శభాష్ పల్లి, దంతాన్ పల్లి, గుండ్లపల్లి 33/11 కే.వి విద్యుత్ సబ్ స్టేషన్ లకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. ఈ సాంకేతిక సమస్య పరిష్కారం కోసం విద్యుత్ నిలుపుదల చేయడం జరుగుతుంది కాబట్టి విద్యుత్ శాఖకు రైతులు, వినియోగదారులు సహకరించాలని ఏఈ నరేందర్ విజ్ఞప్తి చేశారు.

# గురుపౌర్ణమికి ఘనమైన ఏర్పాట్లు

- గురుపీఠం చైర్మన్ జిన్నారం శివకుమార్ గౌడ్



**శివ్వంపేట, జులై 23 (జనంసాక్షి):** శ్రీ గురు పీఠంలో ఈ నెల 29న గురు పౌర్ణమి వేడుకల సందర్భంగా నిర్వహించే వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గురు పూర్ణిమ పూజలను విజయవంతం చేయాలని శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్ గురువారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురు పూర్ణిమ పూజలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. శ్రీ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ దివ్య ఆశీస్సులతో గూడూరు గ్రామానికి చెందిన పెద్దగొని జిన్నారం రమాదేవి-శివకుమార్ గౌడ్ దంపతులు నిర్మించి ప్రతిష్ఠించిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి, శిరిడి సాయిబాబా దేవతామూర్తులు కొలువుదీరిన ఈ పుణ్యక్షేత్రంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

గురుపౌర్ణమి సందర్భంగా తెల్లవారుజాము నుంచే ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయని ట్రస్టు సభ్యులు తెలిపారు. ఉదయం 7 గంటలకు శ్రీ మహా దత్తాత్రేయ స్వామివారికి మహారుద్రాభిషేకం, 9 గంటలకు దత్తాత్రేయ అష్టోత్తర శతనామావళి అర్చన, ఉదయం 9.30 గంటలకు గురుస్తుతుల పఠనం, 10 గంటలకు శ్రీ దత్త హారతి, 10.30 గంటల నుంచి శ్రీ గురు చరిత్ర పారాయణం నిర్వహించనున్నారని తెలియజేశారు. అదే విధంగా శిరిడి సాయిబాబా ఆలయంలో ఉదయం 6 గంటలకు కాకడ హారతి, 7 గంటలకు అభిషేకం, 7.30 గంటలకు అర్చన, మధ్యాహ్నం 12 గంటలకు మహా హారతి, మధ్యాహ్నం 2 గంటలకు భక్తులందరికీ అన్నప్రసాద వితరణ, సాయంత్రం 6 గంటలకు సంధ్యా హారతి, రాత్రి 9 గంటలకు శేజ్ హారతితో కార్యక్రమాలు ముగుస్తాయి.

గురుపౌర్ణమి నాడు పరమ గురువులను దర్శించుకోవడం విశేష పుణ్యమని, భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి శ్రీ దత్తాత్రేయ మహాస్వామి, శిరిడి సాయిబాబా ఆశీస్సులు పొందాలని శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కోరారు. పంచవటి క్షేత్రంగా పేరుగాంచిన ఈ అరుదైన శ్రీ గురుపీఠంలోని పంచాయతన గురువరం పర దేవాలయాన్ని దర్శించుకోవడం ద్వారా ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# గీత కార్మికులకు అండగా వనమహోత్సవం

- కొంగోడులో ఈత చెట్లను నాటిన ఎక్సైజ్ అధికారులు



**కొల్చారం, జులై 23(జనంసాక్షి):** పర్యావరణాన్ని రక్షించడంతోపాటు గీత కార్మికులకు జీవనోపాధిని మెరుగుపరిచేదిశగా మెదక్ ఎక్సైజ్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో వన మహోత్సవాన్ని నిర్వహించారు. కొల్చారం మండలం కొంగోడు గ్రామంలో గ్రామ పంచాయతీ పాలక వర్గముతో పాటు మెదక్ ఎక్సైజ్ అధికారులు ఈత మొక్కలు నాటారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో తనవంతుగా ఒక్క మొక్క నాటి దానిని సంరక్షించితే భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వామి వార్డు మెంబర్లు గ్రామస్తులు మెదక్ ఎక్సైజ్ అధికారులు ఎస్సై మాన్సింగ్ తోపాటు కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# గూడెం గ్రామానికి చెందిన యువకుడు బోనాల అనిల్‌కు పీహెచ్‌డీ

- గర్వకారణం అని మురిసిన గ్రామస్తులు
- అభినందనల వెల్లువ



**బెజ్జంకి, జులై 23 (జనంసాక్షి):** బెజ్జంకి మండలం గూడెం గ్రామానికి చెందిన బోనాల మొండయ్య-ఎల్లవ్వ దంపతుల కుమారుడు బోనాల అనిల్ శాతవాహన విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ వైవా-వోసేను విజయవంతంగా పూర్తి చేసి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీకి అర్హత సాధించారు. వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి డా.డి.హరికాంత్ పర్యవేక్షణలో తెలంగాణలోని ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల పనితీరు ఒక తులనాత్మక అధ్యయనం అనే అంశంపై అనిల్ పరిశోధన చేశారు.ప్రస్తుతం గోదావరిఖని విశ్వవిద్యాలయ పీజీ కళాశాలలో వాణిజ్యశాస్త్ర విభాగంలో పార్ట్‌టైమ్ అధ్యాపకుడిగా సేవలందిస్తున్నారు. అనిల్ పీహెచ్‌డీ సాధించడం గూడెం గ్రామానికి గర్వకారణమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ అధికారులు,అధ్యాపకులు,పరిశోధకులు,విద్యార్థులు అనిల్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# పేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**నారాయణపేట, జులై 23 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం ఎన్నుకొన్నారు. తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఆదేశానుసారం నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఎన్నిక చేయడంజరిగింది.జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ పరిశీలకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ జిల్లా కమిటీ చైర్మన్ గా బాలకృష్ణారెడ్డి ఫౌండేషన్, అలాగే అధ్యక్షులుగా నాగేశ్వరరెడ్డి, కార్యదర్శిగా చెన్నారం వెంకటప్ప, కోశాధికారిగా తలప్పలను ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఎన్నికను జిల్లా అడ్హక్ బాడీ చైర్మన్ కురుమూర్తి గౌడ్ , కన్వీనర్ నర్సిములు, మెంబర్స్ యాదయ్య గౌడ్ చంద్రశేఖర్ అబ్జర్వర్ శెట్టి వెంకటేష్,రాష్ట్ర పరిశీల కులు యాదయ్య గౌడ్ , ఉమామహేశ్వరరెడ్డి, కుర్మన్న, అబ్రహం పాల్గొన్నారు. ఈ కమిటీలో ఉపాధ్యక్షులుగా జి ఆర్ రెడ్డి, ఈరప్ప, సూర్యప్రకాష్ రెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్ల విజయ్ కుమార్ కుమార్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరియు దామోదర్ రెడ్డి, బండి వేణుగోపాల్, లీగల్ అడ్వైజర్ నితీష్ గౌడ్, బాలరాజు, శ్రీనివాసులు, పిడిలు నర్సిములు, రత్నయ , అనంతసేన, సాయినాథ్, రత్నయ్య ,రవి, రామకృష్ణారెడ్డి, భీంరెడ్డి వేణుగోపాల్, మీనా కుమారి, పర్వీన్, రేణుక ,విష్ణు వర్ధన్ రెడ్డి, రాఘు ల పాల్గొన్నారు.

# రీ సర్వేతో భూ సమస్యలకు చెక్: కలెక్టర్ ప్రతిమాసింగ్




**మెదక్ రూరల్, జూలై 23 (జనంసాక్షి):** గురువారం మెదక్ మండలం కోమటూరు గ్రామంలో భూభారతి భూముల రీ సర్వేలో గ్రామసభలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, ఏడి ల్యాండ్ సర్వే కిషన్ రైతులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. భూభారతి భూముల రీ సర్వే గ్రామసభలో కలెక్టర్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి మోకాపై సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రైతులకు ప్రభుత్వం లబ్ది చేకూర్చనుందని, అక్రమంగా పట్టాలు పొంది ప్ర భుత్వ సంక్షేమ ఫలాలు పొందుతున్న వారికి ఇకపైన రద్దయ్యేలా చర్యలు చే పడతామని, నిజమైన రైతులకు న్యాయం చేస్తామన్నారు. భూ భారతి రెవె న్యూ సదస్సుల్లో వచ్చిన భూ సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీ లించి రికార్డులను చూసి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రికార్డులు, మోకా, పట్టాదారుల వివరాలు ఇతర అంశాలను పరిగనలోకి తీసుకుని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

మొదటగా గ్రామంలోని భూములకు సంబంధించి హద్దులు నిర్ధారిస్తామని, తద్వారా గ్రామానికి సంబంధించిన భూమిస్పష్టత వస్తుందని, ప్రభుత్వ భూముల సైతం నిర్ధారణ అవుతాయన్నారు. పట్టా కలిగి ఉండి మోకాపై లేకపోవడం, మోకాపై ఉండి పట్టా కలిగి ఉండకపోవడం అంశాలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ భూములు ఆక్ర మిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. సర్వేయర్లు, ప్రజల సహకారంతో సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందన్నారు కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ లక్ష్మణ్ బాబు రాజు పల్లి సర్పంచ్ దోతి నారాయణ కోమటూరు సర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ వాడు నెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం హేయమైన చర్య



- నీట్ లీకేజీపై పార్లమెంటులో చర్చ జరపాలి
- ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తారా
- కేంద్ర విద్యాశాఖ మంత్రి తన పదవికి రాజీనామా చేయాలి
- జిల్లా ఉపాధ్యక్షులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి

**వెల్దుర్తి, జూలై 23 (జనంసాక్షి):** తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జిలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు హనుమాన్ గారి నరేందర్ రెడ్డి అన్నారు ఈ ఘటన చాలా బాధాకరమని ఆయన ఈ ఘటన ఖండించారు ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడుకి భారత రాజ్యాంగం కల్పించిందని ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలను అంచివేయడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యలను వినాలే తప్ప. హలో ప్రయోగంతో నిరసనలను అణిచివేయకూడదని ఆయన సూచించారు నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేసి ప్రధాని మోడీ విద్యార్థులకు క్షమాపణ లు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో సుమారు మూడు న్నర కోట్ల నీట్ పరీక్ష రాయగా ఈ లీకేజీల వల్ల దేశంలో చాలామంది విద్యార్థులు తన బంగారు భవిష్యత్తును కోల్పోయినట్లు ఆయన తెలిపారు వెంటనే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని లేనిపక్షంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అలాగే రేపు ఈ ఘటనను నిరసిస్తూ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూసివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎల్-నినో పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించిన అధికారులు



**బెజ్జంకి, జూలై 23 (జనంసాక్షి):** మండలంలోని దాచారం గ్రామంలో ఎల్-నినో పరిస్థితులు, వర్షాభావ పరిస్థితుల్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రత్యామ్నాయ పంటల సాగు,నీటి సంరక్షణ తదితర అంశాలపై గురువారం రైతు అవగాహన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో ప్రవీణ్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను సాగుచేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సూచనలు, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్,ఆర్డబ్ల్యూఎస్ అనిత మాట్లాడుతూ నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని,తాగునీటి పరిరక్షణతో పాటు నీటి సంరక్షణకు గ్రామ ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దీటి బాలనర్సు, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు అశోక్, రాజు, మహేష్, వనిత, రాజు, గ్రామంలోని వివిధ శాఖల ఉద్యోగులు, గ్రామ పెద్దలు, రైతులు, ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టు అప్రజాస్వామికం



**బెజ్జంకి,జూలై 23,(జనంసాక్షి):** నీట్ విద్యార్థులపై లాఠీచార్జి,ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీల అరెస్టును నిరసిస్తూ బెజ్జంకి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ మాట్లాడుతూ నీట్ పరీక్షలో అవకతవకలను ప్రశ్నించిన విద్యార్థులపై లాఠీచార్జి చేయడం, విద్యార్థులకు మద్దతుగా నిలిచిన రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీలను అరెస్టు చేయడం బీజేపీ ప్రభుత్వ నియంతృత్వ విధానానికి నిదర్శనమన్నారు. నీట్ విద్యార్థులకు వెంటనే న్యాయం చేయాలని,పరీక్షలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అక్కరవేణి పోచయ్య,సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, సర్పంచ్‌లు పులి రమేష్, గండికోట సురేష్,జెట్టి రమేష్,నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి శరత్,మండల యూత్ అధ్యక్షుడు సందీప్,జెల్ల ప్రభాకర్,రావుల నర్సయ్య,చెప్యాల శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామ చేయాలి

- కాంగ్రెస్ నాయకులు రాస్తారోకో
- డీసీసీ వైస్ ప్రెసిడెంట్ రామేశ్వరమ్మ కురుమన్న



**మల్దకల్ జూలై 23 (జనంసాక్షి):** టీపీసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మల్దకల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటన్న ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డీసీసీ వైస్ ప్రెసిడెంట్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామేశ్వరమ్మ కురుమన్న,హాజరై మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 12 ఏళ్ల కాలంలో సుమారు 152 పరీక్షల పేపర్లు లీకేజ్ కావడం ప్రధానమంత్రి ప్రభుత్వానికి చేతగానితనానికి నిదర్శనం అని విమర్శించారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఎంపీలు నిరసన చేబడితే అరెస్టు చేయడం తగదన్నారు. ప్రధానమంత్రికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే విద్యాశాఖ మంత్రి చే రాజీనామా చేయించి యువతకు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు



**రాజాపూర్, జూలై 23(జనంసాక్షి):** పార్లమెంటరీ ప్రతిపక్ష నేత కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ, రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో గురువారం ప్రధాని దిష్టిబొమ్మను మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, పోలేపల్లి యాదయ్య,గోనేల రమేష్, గణేష్, విక్రమ్ రెడ్డి వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర పోరాటానికి స్ఫూర్తినిచ్చిన తిలక్



**నారాయణపేట జూలై 23(జనంసాక్షి):** దేశ స్వతంత్ర పోరాటానికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడు బాలగంగాధర్ తిలక్ అని వక్తలు పేర్కొన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని వీరసావర్కర్ చౌరస్తాలో వివిహెచ్‌పి భజరంగ్ దల్ ఆధ్వర్యంలో గంగాధర్ తిలక్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన స్ఫూర్తి అందరికి ప్రేరణ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిహెచ్‌పి, భజరంగ్ దల్,బిజెపి నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవానికి న్యాయవాదులకు ఆహ్వానం

**చేర్యాల, జూలై 23(జనంసాక్షి) :** ఈనెల 26వ తేదీన ప్రారంభం కానున్న కొమురవెల్లి మల్లన్న రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికను గురువారం బిజెపి నాయకులు చేర్యాల బార్ అసోషియేషన్ అధ్యక్షులు ఆరెళ్ల వీర మల్లయ్యకు అందించారు.

ఈ కార్యక్రమంలో చేర్యాల బార్ అసోషియేషన్ ఉపాధ్యక్షులు కాటం సురేందర్, బురుగు యాదగిరి గౌడ్, ఆరెల్ల మహేందర్, తాటికొండ ప్రణీత్ న్యాయవాదులు పొన్నం సురేష్ ,దర్శనం ప్రశాంత్,కాడింగుల సౌమ్య, రిక్కల రామకృష్ణారెడ్డి, బొడ్డు అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉన్నత భవిష్యత్తు సాధ్యం..

- ఎంఈఓ తారాసింగ్



**నర్సాపూర్, జూలై 23 (జనంసాక్షి):** ప్రతి చిన్నారికి విద్య ప్రాథమిక హక్కు అని, విద్య ద్వారానే వ్యక్తిత్వ వికాసంతో పాటు ఉన్నత భవిష్యత్తు సాధ్యమవుతుందని ఎంఈఓ తారా సింగ్ పేర్కొన్నారు. జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, మెదక్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు నర్సాపూర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 'విద్య యొక్క ప్రాముఖ్యత' అంశంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్పర్సన్, న్యాయమూర్తి ఎం. హేమలత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల విద్యాధికారి డి. తారాసింగ్, ఎస్ఐ కృష్ణ, లీగల్ సర్వీస్ న్యాయవాది కాట్రోత్ రాజు నాయక్, న్యాయవాది మధుశ్రీ శర్మ, ప్రధానోపాధ్యాయులు సామ్య నాయక్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా అభ్యసించి విజ్ఞానవంతులుగా ఎదగాలని సూచించారు. విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని, చదువుతోనే సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించవచ్చని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకమని వివరించారు.

ఈ సందర్భంగా విద్యా హక్కు, బాలల హక్కులు, రాజ్యాంగం కల్పించిన అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, ఉపాధ్యాయులు బాలకృష్ణ, రమేష్ రాజ్, శ్రీనివాస్, లీగల్ సర్వీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బుదేరా గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

- **ప్రిన్సిపాల్ డాక్టర్ పుణ్య శైలజ**



**మునిపల్లి, జూలై 23 (జనంసాక్షి):** మునిపల్లి మండలంలోని బుదేరా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పుణ్య శైలజ తెలిపారు.

ఈ నెల 25వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన ఎస్సీ, మైనారిటీ విద్యార్థినులు ప్రవేశాలకు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఇంటర్, పదో తరగతి మార్కుల మెమోలు, బదిలీ ధ్రువపత్రం (టీసీ), బోనాఫైడ్ ధ్రువపత్రం, కుల ధ్రువీకరణ పత్రం, తాజా ఆదాయ ధ్రువీకరణ పత్రం, దోస్త్ గుర్తింపు సంఖ్య, ఆధార్ జిరాక్స్ ప్రతులు, పది పాస్‌పోర్టు సైజు ఫొటోలుతో కళాశాలకు నేరుగా వచ్చి ప్రవేశం పొందాలని సూచించారు.

కళాశాలలో బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ (కంప్యూటర్ అప్లికేషన్స్), బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ (బిజినెస్ అనలిటిక్స్), బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ (జనరల్), బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ (టాక్సేషన్), బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ (ఆనర్స్), బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## వాతావరణాన్ని బట్టి రైతులు పంటలు సాగుచేయాలి



**శివ్వంపేట, జూలై 23 (జనంసాక్షి):** ప్రస్తుతం నెలకొన్న ఎల్ నినో వాతావరణాన్ని బట్టి రైతులు పంటలను సాగు చేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి లావణ్య అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఎల్‌నీనో ప్రభావం వల్ల కొన్ని ప్రాంతాల్లో వర్షపాతం తగ్గడం ,అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో పంటల పెరుగుదలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంటుందన్నారు. నీటి వినియోగాన్ని పొదుపుగా నిర్వహించడం అలాగే నేలలో తేమను కాపాడే చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. అలాగే ప్యాక్స్, ఇతర ఎరువుల డీలర్లకు రవాణా ఛార్జీల ఖర్చులను ఇటీవల నిలిపివేసిన నేపథ్యంలో దూరాన్ని బట్టి విక్రయ కేంద్రాలు రవాణా ఛార్జీలు తీసుకుంటారని, దీనిని రైతులు గుర్తించాలని, దీనివల్ల యూరియా ధరలో మార్పులుంటాయని ఏవో తెలియజేశారు.

## క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరి

- **మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేత**



**అయిజ, జులై 23 (జనంసాక్షి):** అయిజ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేత నాయకత్వం వహించారు. అర్హత కలిగిన విద్యార్థినీలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్వేత మాట్లాడుతూ, హెచ్‌పీవీ వైరస్ వల్ల భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించడంలో ఈ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. 19-07-2011 నుండి 19-07-2012 మధ్య జన్మించిన విద్యార్థినీలకు ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. వ్యాక్సిన్ పూర్తిగా సురక్షితమైనదని, బాలికల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న ముఖ్యమైన కార్యక్రమమని ఆమె వివరించారు. అర్హులైన విద్యార్థినీలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎన్ఎం ప్రమీల, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బాలగంగాధర్ తిలక్ 170వ జయంతి

- **ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు**




**నాగర్ కర్నూల్, జూలై 23 (జనంసాక్షి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ నాగర్‌కర్నూల్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం నాడు బాలగంగాధర్ తిలక్ 170 జయంతి సందర్భంగా ఏబీవీపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు మాట్లాడుతూ, స్వరాజ్యం నా జన్మహక్కు దానిని సాధించుకొని తీరుతాను అనే మహోన్నత నినాదంతో భారత స్వాతంత్ర్యోద్యమానికి నూతన ఊపునిచ్చిన మహనీయుడు, లోకమాన్య బాల గంగాధర్ తిలక్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నాము. నేటి యువత బాల గంగాధర్ తిలక్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధి, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యతల పట్ల అంకితభావంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిస్తున్నాము. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ప్రసాద్, నగర సంయుక్త కార్యదర్శి శివ, భరత్, మార్కండేయ మహిళా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

# భవిష్యత్ ఐటీ ఉద్యోగాలకు సిద్ధం కావాలి..

- **జేఎన్టీయూహెచ్ సుల్తాన్పూర్‌లో 'స్కిల్స్ ఫర్ ది ఫ్యూచర్ ఐటీ వర్క్‌ఫోర్స్' సెమినార్**



**చౌట్కూర్, జూలై 23 (జనంసాక్షి):** చౌటకూర్ మండలం పరిధిలోని సుల్తాన్పూర్, జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, సుల్తాన్పూర్‌లో శిక్షణ, ఉపాధి కల్పన విభాగం ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో గురువారం "స్కిల్స్ ఫర్ ది ఫ్యూచర్ ఐటీ వర్క్‌ఫోర్స్" అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీటెక్ చివరి సంవత్సరం ఈసీఈ, సీఎస్ఈ, సీఎస్ఈ ఏఐ & ఎంఎల్ విద్యార్థులు పాల్గొన్నారు.

సెమినార్‌లో రాజ్ కుమార్ ఫుల్ స్టాక్ విత్ ఏఐ ఇంజినీర్ ట్రైనర్, వివేక్ జావా బ్యాకెండ్ డెవలపర్, నిఖిల్ ఏఐ ఇంజినీర్, కిరణ్ వీఎల్ఎస్ఐ ఇంజినీర్లు ముఖ్య వక్తలుగా పాల్గొని, ఐటీ రంగంలో వేగంగా వస్తున్న మార్పులు, కృత్రిమ మేధస్సు ఏఐ, ఫుల్ స్టాక్ డెవలప్మెంట్, జావా బ్యాకెండ్ డెవలప్మెంట్, వీఎల్ఎస్ఐ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ఉన్న అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. భవిష్యత్ ఉద్యోగ అవకాశాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు విశ్లేషణాత్మక ఆలోచన, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే ఇంటర్న్‌షిప్‌లు, లైవ్ ప్రాజెక్టులు, కోడింగ్ పోటీలు, పరిశ్రమ గుర్తింపు పొందిన సర్టిఫికేషన్ కోర్సుల్లో పాల్గొనడం ద్వారా తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకోవాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.విశ్వనాథ రాజు మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో సంప్రదాయ విద్యతో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. ఏఐ, ఫుల్ స్టాక్ డెవలప్మెంట్, జావా, వీఎల్ఎస్ఐ వంటి రంగాల్లో ప్రావీణ్యం సాధించడం ద్వారా మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ అధికారి డా. ఎం. శైలజ మాట్లాడుతూ, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. శిక్షణా కార్యక్రమాలు, పరిశ్రమ నిపుణుల మార్గదర్శకత్వం, ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్లేస్‌మెంట్లలో విజయవంతం కావడానికి సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్య పరిష్కార సామర్థ్యం, ఆత్మవిశ్వాసం కూడా ఎంతో అవసరమని వివరించారు.

సెమినార్ అనంతరం నిర్వహించిన ప్రశ్నోత్తర కార్యక్రమంలో విద్యార్థులు కెరీర్ ప్రణాళిక, ఉన్నత విద్య, ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్ సన్నద్ధత, ప్రముఖ ఐటీ సంస్థల అంచనాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. భవిష్యత్ ఐటీ వర్క్‌ఫోర్స్‌లో విజయవంతం కావాలంటే నిరంతర అభ్యాసం, నైపుణ్యాల అభివృద్ధి, సానుకూల దృక్పథం ఎంతో అవసరమని వక్తలు సూచించారు.

# శిశు మరణాలను అరికట్టాలి... క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

- **ఇంచార్జ్ జిల్లా వైద్యాధికారి గణేశ్వర్**

**మెదక్ బ్యూరో, జులై 23 (జనంసాక్షి):** జిల్లాలో శిశు మరణాలు అరికట్టాలని జిల్లా వైద్యాధికారి గణేశ్వర్ సంబంధిత అధికారులు, సిబ్బందిని అదేశించారు. గురువారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో జిల్లాలోని వైద్యాధికారులు, సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ అనంతరం ఆయన మాట్లాడుతూ గత మూడు నెలలో జిల్లాలో 7 శిశు మరణాలు జరగడంతో వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జరిగిన మరణాలలో వైద్యులు, సిబ్బందిలో ఎలాంటి తప్పిదాలు లేవని తెలిపారు. పిల్లలు తక్కువ బరువుతో జన్మించడం, నెలలు నిండకుండానే పుట్టడం, కవలలు జన్మించడం తదితర కారణాలతో మరణించినట్లు తెలిపారు. అయినప్పటికీ వైద్య సిబ్బంది, సూపర్‌వైజర్లు ఆస్పత్రిలో చేరిన గర్భిణీలను పరిశీలించి పూర్తి ఆరోగ్యవంతమైన పిల్లలు పుట్టడానికి అవసరమైన అన్ని సూచనలు, సలహాలు అందించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సాధారణ కాన్పులతోపాటు ఆపరేషన్‌ల ద్వారా పుట్టిన పిల్లల మరణాలు జరుగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించినట్లు తెలిపారు. అలాగే జిల్లా కేంద్ర ఆస్పత్రి, మాతా శిశు కేంద్రాల్లో తాగునీటి వసతులు, పారిశుద్ధ్యం తీవ్రంగా లోపించినట్లు ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. నిర్వాహకులు తక్షణం పారిశుద్ధ్య



చర్యలు చేపట్టి రోగులకు సేవలందించాలన్నారు. అలా త్రాగునీరు వసతులు కల్పించాలని ఆదేశించారు. తనిఖీల్లో సమస్యలున్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ఓ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఐఓ జయశ్రీ, మలేరియా అధికారిణి నవ్య, ఏఓ హరిప్రసాద్, మెడికల్ అధికారులు, సూపర్‌వైజర్స్ పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

- **నాగర్ కర్నూల్ ఆర్డీవో ఈ.అర్చన**



**తెలకపల్లి, జులై 23, (జనంసాక్షి):** ఎన్నికల కమిషన్ ప్రతిసాత్మకంగా నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రతి ఒక్కరూ పారదర్శకంగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ ఆర్.డి.ఓ ఈ.అర్చన అన్నారు. గురువారం మండల కేంద్రానికి చేరుకున్నవారు ప్రత్యేక ఓటర్ జాబితా కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మండలంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ దరఖాస్తు స్వీకరణ, నమోదును పరిశీలించి బిఎల్‌వోలకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విజయ్ కుమార్, ఉప తాసిల్దార్ లక్ష్మణ్ నాయక్ ఉప సర్పంచ్ వారణాసి శ్రీనివాసులు, బిఎల్‌ఓలు చంద్రకళ అక్కరి, రామచంద్రమ్మ, లక్ష్మమ్మ, నీలమ్మ బి ఎల్ ఈ లు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## గుడేబల్లూరు దళితులు, బిసిలకు భూములు చూయించాలి



**కృష్ణ, జూలై 23 (జనంసాక్షి):** మండల గుడెబల్లూరు గ్రామంలో 2005 సంవత్సరంలో గ్రామాంలో ప్రభుత్వ పట్టాపొందిన దళితులకు, బీసీలకు భూములు చూయించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కృష్ణ తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా నుద్దేశించి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పుంజనూర్ ఆంజనేయులు,గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం భూమిలేని పేదలను గుర్తించి పట్టాలు ఇవ్వడం జరిగింది కానీ భూములు చూయించడం మాత్రం ప్రభుత్వం మరిచిపోయిందని విమర్శించారు గ్రామశివారులోగల సర్వే నెంబరు 348,374,342, 412402419సర్వే నెంబర్లు దాదాపు 50 మంది రైతులకు గాను భూమిలేని పేదలను గుర్తించి ప్రభుత్వం పట్టా సర్టిఫికెట్లు ఇచ్చింది, కొత్తపాసుపుస్తకాలు కూడా వచ్చాయి దాదాపు 20 సంవత్సరాలు గడుస్తున్న పేదలకు భూములు చూపించాలని అనేకసార్లు అధికారులకు మొరపెట్టుకున్న భూమి చూపించడం లేదని అన్నారు .ఇప్పటికైనప్రభుత్వం రెవెన్యూ అధికారులు భూములు కొలత చేసి హద్దులు చూయించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీశైలం కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు భరత్, రైతుసంఘం నాయకులు వాకిటి వెంకటయ్య,దేవప్ప, రైతులు గిర్నీ శంక్రప్ప,గిర్నీ శివప్ప,రవి,సంజీవ్,బెబ్బిలి రామప్ప, వెంకటేష్, తదితరలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం: తపస్




పాపన్నపేట, జూలై 23 (జనంసాక్షి): ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తపస్ ముందుంటుందని అ శాఖ మండలాధ్యక్షుడు పైతర దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. గురువారం పాపన్నపేట ఉన్నత పాఠశాలలో తపస్ సంఘం ఆధ్వర్యంలో 2026 సభ్యత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 1న చేపట్టే రాష్ట్రస్థాయి ధర్నాకు ఉపాధ్యాయులు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో తపస్ మండల ప్రధాన కార్యదర్శి బోయిని రాజశేఖర్, జిల్లా కోశాధికారి మంగ నర్సింలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ తదితరులు ఉన్నారు.

## నేడు యూసుపూర్‌లో గ్రామదేవతలకు బోనాలు



రాయికోడు,జూలై 23, (జనంసాక్షి): మండల పరిధిలోని యూసుఫ్ పూర్ గ్రామంలో ఈనెల 24న గ్రామ దేవతలకు బోనాల ఊరేగింపు కార్యక్రమాన్నీ నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ పట్లోళ్ల సంగారెడ్డి స్పష్టం చేశారు. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమయ్యే దైవ కార్యక్రమానికి గ్రామ పెద్దలతో పాటు వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

## రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ కాంగ్రెస్ నిరసన



చేర్యాల, జూలై 23 (జనంసాక్షి): నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి నిరసనగా రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం చేర్యాల మండల అధ్యక్షులు మంజే మల్లేశం, పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం పాత బస్ స్టాండ్ వద్ద రోడ్డుపై ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి బాధ్యత వహిస్తూ వెంటనే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న యువతపై అత్యంత కర్కశంగా దాడి చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. యువతకు మద్దతిస్తున్న రాహుల్ గాంధీని, ప్రియాంక గాంధీని అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ స్మృతి వనం నిర్మాణానికి నా వంతు కృషిచేస్తా

నారాయణపేట, జులై23 (జనంసాక్షి): నారాయణపేట జిల్లా చరిత్రలో నిలిచిపోయేలా జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ స్మృతి వనం నిర్మాణానికి ఇక్కడి యువత..ఆయా సంఘాల పెద్దలు నిర్ణయం తీసుకున్నారు.

ఈ మేరకు చత్రపతి శివాజీ మహారాజ్ చరిత్రను కనులకు కట్టేలా నిర్మాణ పనులు ప్రారంభించారు.కాగ గురువారం చత్రపతి శివాజీ మహారాజ్ స్మృతి వనం నిర్మాణ పనులను జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయ్ కుమార్ నిర్మాణ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. నిర్మాణానికి సంబంధించిన ప్లానింగ్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కౌన్సిలర్ యు. మహేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, పళ్ళ రఘు,గోపి కృష్ణ, నవీన్ తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ ప్రాంగణం ఏర్పాటుకు డిఎం స్వామి స్థల పరిశీలన



న్యాల్‌కల్, జూలై 23,(జనంసాక్షి): ఆర్టీసీ ప్రయాణికులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు జహీరాబాద్ ఆర్టీసీ డిఎం స్వామి, మండలంలోని మిర్జాపూర్ (బి) గ్రామ సర్పంచ్ నిర్మల – జగన్నాథ్ రెడ్డిలు దృష్టి సారించారు. గురువారం జహీరాబాద్ – బీదర్ రోడ్డు సమీపాన "ప్రయాణ ప్రాంగణం" నిర్మాణం కోసం అవసరమగు స్థలాన్ని పరిశీలించారు. ప్రాంగణానికి అవసరమైన స్థలం ఏర్పాటుకు సర్పంచ్, పలువురు గ్రామస్తులు ఆర్టీసీ డిఎం తో స్థలాన్ని పరిశీలించారు. జహీరాబాద్ కు చెందిన (ఎక్స్ ప్రెస్) డిపోలు మినహా ఇతర డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులు మీర్జాపూర్ (బి) వద్ద ఆగడం లేదని పలువురు ప్రయాణికులు డిఎం దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో విలాస్ రెడ్డి, రఫీ యుద్దీన్, సుభాష్, చంద్రన్న, తదితరులు ఉన్నారు.

## ఖాజాపూర్‌లో మొక్కలు నాటిన ఎంపీడీవో దామోదర్



చిన్నశంకరంపేట, జూలై 23 (జనంసాక్షి): చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలో ఎంపీడీవో దామోదర్ గ్రామ సర్పంచ్ మన్నే బాలస్వామి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి 5 మొక్కలు నాటాలని సూచించారు. పర్యావరణాన్ని పరిరక్షించాలంటే ఇంటింటికి ఖాళీ స్థలాల్లో రైతు పంట పొలాలలో మొక్కలు నాటాలని సూచించారు. స్వచ్ఛమైన గాలి కోసం మొక్కలు నాటాలని నాటిన మొక్కలు వృక్షాలుగా తయారవుతాయి అని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మన్నేబాలస్వామి, గ్రామ కార్యదర్శి ప్రభాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## "భూ రీసర్వే" సేవలపై రైతులకు అవగాహన



న్యాల్‌కల్, జూలై 23, (జనంసాక్షి): "భూ భారతి – భూ రీసర్వే" కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని బసంతపూర్, మరియంపూర్ గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించారు. ఆయా గ్రామాలకు చెందిన గ్రామ సర్పంచులు విజయలక్ష్మి, నాగేశ్వరిల అధ్యక్షతన జరిగిన గ్రామసభల్లో.. ఉప తహసిల్దార్ రాజిరెడ్డి, పలువురు రెవెన్యూ సిబ్బంది "భూ రీసర్వే" కార్యక్రమంపై రైతులకు అవగాహన కల్పించారు. చేపట్టనున్న "భూ రీసర్వే" తో భూ సమస్యలు పరిష్కారమై, రైతులకు ఎంతో మేలు చేకూరనుందని ఉప తహసిల్దార్ రైతులకు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు కాశీనాథ్, ఆయా గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై అధికారులతో సమీక్ష



న్యాల్‌కల్, జూలై 23, (జనంసాక్షి): మండలంలో కొనసాగుతున్న సంక్షేమాల పథకాల అమలు, చేపడుతున్న పలు అభివృద్ధి పనులపై మండల ప్రత్యేకాధికారి సమీక్ష నిర్వహించారు. గురువారం న్యాల్‌కల్ లోని మండల పరిషత్ సమావేశ మందిరంలో వివిధ శాఖాధికారులతో మండల ప్రత్యేక అధికారి యాదగిరి సమీక్ష నిర్వహించారు. తహసిల్దార్ ప్రభువులు, ఎంపీడీఓ షాగుప్త ఇర్ఫత్, తదితరుల పర్యవేక్షణలో సమీక్ష సమావేశం ఉదయం 11:30 గంటల నుండి సాయంత్రం వరకు కొనసాగింది. విద్య, వైద్యం, ఉపాధిహామీ, త్రాగునీరు, పారిశుధ్యం,ఇందిరమ్మ గృహలక్ష్మి, విద్యుత్తు, పశువైద్యం, అంగన్వాడి, ఐకెపి, తదితర శాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన జిపిఓలు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు సమన్వయంతో సమీక్షించి గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగేలా, సమస్యలు తలెత్తకుండా దృష్టి సారించాలని ప్రత్యేకాధికారి సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు.

## ప్రభుత్వ పాఠశాలకు లక్షలు విలువచేసే సామాగ్రి అందజేత




చేర్యాల, జూలై 23 (జనంసాక్షి): పోతిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలకు మరికొండ కృష్ణ గంగమ్మ, మరికొండ వెంకట్ సాయి సాగరిక కుమారుడు అయాన్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాలకు కంప్యూటర్, విద్యార్థులకు ఆట వస్తువులు ,బ్యాగులు ,నోట్ బుక్స్, పెన్సిల్స్, పౌచులు వెంకట్ సాగరిక వారి చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ మనిషికి సమాజంలో గుర్తింపు తీసుకువచ్చేది చాలా మంది డబ్బు అనుకుంటారు కానీ అదియెప్పటికి కాదు.. చదువు మాత్రమే మనిషికి గుర్తింపు. చదువుతోనే మనిషికి సంస్కారం, వినయం, విజ్ఞానం అందుతాయి. ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి వారి ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ దాతలను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. గిరి కిషన్, గ్రామ సర్పంచ్ మెదమైన కుమార్, ఉపాధ్యాయులు ఆయిల్ రెడ్డి, కర్రోల్ల విజయ్ కుమార్, సంధ్య రాణి, అంగన్వా టీచర్లు ,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ చామల, మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకలు

- చేర్యాల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు



చేర్యాల, జూలై 23 (జనంసాక్షి): భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ తెలంగాణ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ జన్మదినం సందర్భంగా గురువారం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం చేర్యాల మండల అధ్యక్షులు మంజే మల్లేశం, పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయురారోగ్యాలతో, ఆనందంగా, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధిస్తూ ఉన్నత స్థానాలకు ఎదగాలని శ్రీ మల్లికార్జున స్వామిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామ సర్పంచ్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ విభాగాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీకి మద్దతుగా నిరసన



అయిజ, జులై 23 (జనంసాక్షి): రాహుల్ గాంధీకి మద్దతుగా, బిజెపి చేసిన హింసకాండకు వ్యతిరేకంగా అయిజలో భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి, విద్యార్థులపై చేసిన హింసకాండను నిరసిస్తూ, రాహుల్ గాంధీకి మద్దతుగా నిరసన కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు జయన్న ఆధ్వర్యంలో చేపట్టారు. కేంద్ర ప్రభుత్వాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ గద్వాల్ చైర్మన్ రామేశ్వరమ్మ, పీసీసీ వైస్ చైర్మన్ కురుమన్న ,మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప ,సింగల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు రాముడు,, మాజీ మార్కెట్ గద్వాల్ చైర్మన్ రామేశ్వరమ్మ, కౌన్సిలర్లు మద్దిలేటి, సీనియర్ నాయకులు ఆర్ శ్రీధర్, భూంపురం నరసింహా రెడ్డి , ,ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి

- **జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్**



**నర్సాపూర్,జూలై 23 (జనంసాక్షి):** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ సూచించారు.
గురువారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలు, బీఎల్ఏలతో మాట్లాడి ఓటరు నమోదు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు విలువైనదేనని, ఖచ్చితమైన ఓటరు జాబితానే ప్రజాస్వామ్యానికి బలమైన పునాదిగా నిలుస్తుందని అన్నారు. ఈ నెల 30వ తేదీలోగా ఎస్ఐఆర్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేసేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీరాజు యాదవ్, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు రిజ్వాన్, కౌన్సిలర్లు ఆంజనేయులు గౌడ్, సుధీర్ గౌడ్, దావూద్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు అజ్మాత్, రషీద్, లలిత నర్సింగ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, బీఎల్‌వోలు, బీఎల్ఏలు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

- **మండల వ్యవసాయ అధికారి పి.నర్మద**



**తెల్కపల్లి, జూలై 23 (జనంసాక్షి):** నకిలీ విత్తనాలు, ఎరువుల కొనుగోలులో రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి పి.నర్మద గురువారం సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లైసెన్స్ కలిగిన ఎరువులు, విత్తనాల దుకాణాల నుంచే కొనుగోలు చేసి తప్పనిసరిగా జీఎస్టీ బిల్లు తీసుకోవాలని ఆమె తెలిపారు. విత్తనాల సంచులపై కంపెనీ పేరు, బ్యాచ్ నంబర్, తయారీ తేదీ, గడువు తేదీ, గరిష్ఠ చిల్లర ధర (ఎంఆర్పీ) వంటి వివరాలను పరిశీలించి కొనుగోలు చేయాలని సూచించారు. లేబుల్ లేని విత్తనాలు, బహిరంగంగా విక్రయించే విత్తనాలను కొనుగోలు చేయరాదన్నారు. రైతులు కొనుగోలు చేసిన బిల్లులు, విత్తనాల సంచులు, ట్యాగ్‌లను పంట కోత వరకు భద్రంగా ఉంచుకోవాలని తెలిపారు. విత్తనాల నాణ్యతపై అనుమానం వచ్చినా లేదా మొలక శాతం తక్కువగా ఉన్నా వెంటనే ఏఈఓ లేదా మండల వ్యవసాయ అధికారికి సమాచారం అందించాలని కోరారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నకిలీ విత్తనాల నియంత్రణకు ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్నాయని, రైతులు అప్రమత్తంగా ఉంటేనే నష్టాలను నివారించవచ్చని పేర్కొన్నారు.

# మెల్లచెరువు చౌరస్తాలో మురుగు మయం..

- **ప్రజల అవస్థలు పట్టించుకునేది ఎప్పుడూ?**
- **సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ జానకిరామ్ హామీ**



**గద్వాల జూలై 23(జనంసాక్షి):**
గద్వాల పట్టణంలోని మెల్లచెరువు చౌరస్తా నుంచి పిల్లిగుండ్ల కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి మురుగు నీటితో నిండిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగు నీరు రోడ్డుపైనే నిలిచిపోయి, రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ఈ మార్గం గుండా ప్రతిరోజూ ప్రయాణించే విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలకు వెళ్లే చిన్నారులు మురుగు నీటిని దాటేందుకు అవస్థలు పడుతుండగా, వృద్ధులు జారిపడే ప్రమాదం నెలకొంది.ఇప్పటికే పలువురు ద్విచక్ర వాహనదారులు మురుగు నీటిలో జారి పడిన ఘటనలు చోటుచేసుకున్నాయని స్థానికులు తెలిపారు.దుర్వాసనతో పాటు దోమల బెడద పెరగడంతో ప్రజారోగ్యంపై ఆందోళన వ్యక్తమవుతోంది.సమస్యపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం లభించకపోవడంతో స్థానికులే సుమారు రూ.6 వేల ఖర్చుతో రోడ్డుపై మట్టి వేయించినా పరిస్థితిలో మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మురుగు నీటి సమస్యపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ వార్డు జవాన్‌తో మాట్లాడి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.మెల్లచెరువు చౌరస్తాలో నెలకొన్న సమస్యకు తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. నిల్వ ఉన్న మురుగు నీటిని తొలగించి,డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్,మున్సిపల్ అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే,ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజల ఆరోగ్యం,భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రామచంద్రరావు అరెస్టుపై భగ్గుమన్న బీజేపీ

- **వనపర్తిలో ధర్నా, రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం**



**వనపర్తి బ్యూరో, జూలై 23 (జనంసాక్షి):** తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నరపరాజు రామచంద్రరావును పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్‌లో ధర్నా నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని ఆరోపిస్తూ, తెలంగాణలో నిరసన తెలిపిన బీజేపీ నాయకులను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి ప్రతిపక్ష గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. పోలీసు నిర్బంధాలు, అక్రమ అరెస్టులతో బీజేపీ నాయకులు, కార్యకర్తలను భయపెట్టలేరని, కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా పార్టీ పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీజేపీ అన్ని స్థాయిల్లో ఉద్యమాలు చేపడుతుందని పేర్కొన్నారు. ధర్నా కార్యక్రమంలో బీజేపీ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. శ్రీశైలం, కేతూరి బుడ్డన్న, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు హనుమాన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్, వారణాసి కల్పన, జిల్లా కోశాధికారి బండారు కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు కొత్తకాపు శివారెడ్డి, గోర్ల బాబురావు, సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, మోర్చాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అక్రమ అరెస్టుపై కాంగ్రెస్ ఆగ్రహం

**ఎర్రవల్లి, జులై 23(జనంసాక్షి):** ఎర్రవల్లిలో శాంతియుత నిరసన బీ.జే.పీ ప్రజాస్వామ్య వ్యతిరేక వైఖరిపై మండిపడ్డ –ఎర్రవల్లి మండల పార్టీ అధ్యక్షులు పుటాన్ దొడ్డి వెంకటేష్ యాదవ్ ఎర్రవల్లి మండల కేంద్రంలోని నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా చేపట్టిన ధర్నాలో పాల్గొన్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) పిలుపు ఇవ్వడంతో అలంపూర్ మాజీ శాసనసభ్యులు, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు అలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుటాన్ దొడ్డి వెంకటేష్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును ఖండిస్తూ ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు.
విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారు.ఈ సందర్భంగా ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుటాన్ దొడ్డి వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్‌తో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడింది. తమ హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న విద్యార్థులపై లాఠీచార్జీలు చేయడం, వారికి అండగా నిలిచిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యంపై దాడి. విద్యార్థుల బంగారు భవిష్యత్తును నాశనం చేసే కుట్ర బీజేపీ ప్రభుత్వం చేస్తోంది. ప్రజల గొంతు నొక్కే నిరంకుశ పాలనను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది" అని అన్నారు.




**కాంగ్రెస్ డిమాండ్లు:**
- నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ చేపట్టాలి
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- విద్యార్థుల భవిష్యత్తుకు పూర్తి భరోసా కల్పించాలి
- రాహుల్ గాంధీ గారి అక్రమ అరెస్టును వెంటనే ఉపసంహరించుకోవాలి
- ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలి

ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా డిసిసి అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, డిసిసి సభ్యులు నర్సిరెడ్డి, శ్యాంసుందర్, ఇటిక్యాల మండల పార్టీ అధ్యక్షులు రుక్మనందరెడ్డి, జోగుల రవి, ఆయా గ్రామాల సర్పంచులు రవి ప్రకాష్, శంకర్ నాయుడు, రాముడు, బీసి రెడ్డి, మద్దిలేటి, ప్రభాకర్ రెడ్డి, నారాయణ, సంకపురం రాముడు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు, కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం తెలిపారు.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి

- **మద్దూరు మండల అంబేద్కర్ యువజన సంఘం**



**మద్దూరు జూలై 23 (జనంసాక్షి):** నీట్ పేపర్ లిక్ కి కారకడైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని మద్దూరు మండల అంబేద్కర్ యువజన సంఘం గురువారం రోజు ఉదయం 11 గంటల నుండి 12 గంటలవరకు మద్దూరు అంబేద్కర్ చౌరస్తా దగ్గర రాస్తా రోకో చేసిన అనంతరం, మద్దూరు అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు ఎం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దాదాపు పది సంవత్సరాల నుండి 150 సార్లకు పైగా అన్ని పరీక్షలలో పేపర్ లీక్ చేసి మొన్న నీటి పరీక్షల్లో 14 మంది విద్యార్థుల ఆత్మహత్యకు కారకులైన బిజెపి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, దేశంలో విద్యా వ్యవస్థ నాశనమైందని మండిపడ్డారు. ఈ విషయంపై డిల్లీ జంతర్ మంతర్లో శాంతియుత ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులను దేశ ఉగ్రవాదులుగా పోల్చడం ఏంటని దేశంలో అవినీతిని ప్రశ్నిస్తే ఉగ్రవాదులుగా దేశద్రోహులుగా ముద్ర వేసి కేసులు పెట్టడం బిజెపికి అలవాటుగా మారిపోయిందని అన్నారు.
అదేవిధంగా అంబేద్కర్ సంఘం యువ నాయకుడు విజయ్ మాట్లాడుతూ ఇలాంటి వైఖరిని మీరు మార్చుకోకపోతే ఈ దేశ యువత మీకు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నాయకులు మద్దూరు టౌన్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాల

# బలోపేతానికి విలేజ్ ఆర్గనైజేషన్ భవనాలు కీలకము

- జిల్లా అదనపు కలెక్టర్ బి.నర్సింగ రావు



**గద్వాల నడిగడ్డ, జులై 23(జనంసాక్షి);** మహిళల ఆర్థిక సాధికారత, స్వయం సహాయక సంఘాల బలోపేతానికి విలేజ్ ఆర్గనైజేషన్ భవనాలు కీలకమని బి.నర్సింగ రావు అన్నారు. గురువారం వడ్డేపల్లి మండలంలోని బుడమర్సు గ్రామంలో నూతనంగా నిర్మాణం పూర్తయిన విలేజ్ ఆర్గనైజేషన్ భవనాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలోనే మొట్ట మొదటిగా పూర్తయిన భవనాన్ని సందర్శించిన ఆయన భవన నిర్మాణ నాణ్యత,మౌలిక వసతులు, సమావేశ మందిరం,ఇతర సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, స్వయం సహాయక మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబన, నాయకత్వ వికాసం, సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, పొదుపు,రుణాల నిర్వహణ,జీవనోపాధి కార్యకలాపాల ప్రణాళిక తదితర కార్యక్రమాలకు ఈ విలేజ్ ఆర్గనైజేషన్ భవనం కేంద్రంగా ఉపయోగపడాలని అన్నారు. భవనాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, సక్రమంగా నిర్వహిస్తూ ప్రభుత్వ ఆస్తిగా సంరక్షించాలని, మహిళా సంఘాల సభ్యులు భవనాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకొని గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. భవన నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,గ్రామ పంచాయతీ ప్రతినిధులు,మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూలు మండల

# దివ్యాంగుల పరిరక్షణ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- జిల్లా దివ్యాంగుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నారందాస్ శ్రీశైలం



**నాగర్‌కర్నూల్, జూలై 23 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్ ఆవరణలో బుధవారం నాడు జిల్లా అధ్యక్షులు నారం దాస్ శ్రీశైలం ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ మండల దివ్యాంగుల పరిరక్షణ సమితి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల దివ్యాంగుల అధ్యక్షులుగా సేరి కాశన్న, ఉపాధ్యక్షులుగా డి.రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా ఏ. రామకృష్ణ, కోశాధికారిగా బోనాసి నాగరాజు, గౌరవ అధ్యక్షులుగా కేశముని కృష్ణయ్య, కార్యవర్గ సభ్యులుగా ఆంజనేయులు, అశోక్, జాంగిర్, బాల్ రాజు, సాదిక్, రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ నాగర్ కర్నూల్ మండలంలోని దివ్యాంగుల సమస్యలు పరిష్కార దిశగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మంతటి శేఖర్, హనుమంతు, మల్లయ్య, కర్ణాకర్ రెడ్డి, భారతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని ఇంటి ముందు

# రాహుల్ గాంధీ దర్నా చేయడం సిగ్గుచేటు

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నా.రామచంద్రారెడ్డి
- ప్రజాస్వామ్యం ముసుగులో కాంగ్రెస్ విధ్వంసాలు
- రాష్ట్రంలో ప్రతిపక్షాల గొంతు నొక్కడమే ధ్యేయమా?
- విద్యార్థుల కోసం కాదు కాక్రోచ్ పార్టీకి పోటీగా కాంగ్రెస్ పార్టీ నిరసన చేస్తుంది
- విద్యార్థుల నిరసనలో పేరుతో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విధ్వంసాన్ని దేశ ప్రజలు గమనిస్తున్నారు



**అయిజ, జులై 23 (జనంసాక్షి):** పట్టణ మండల అధ్యక్షులు తెలుగు నర్సింహ, గోపాలకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలోని పాతబస్టాండ్ దగ్గర కేంద్ర ప్రభుత్వ విధానాలు మరియు దేశ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని నిరసన తెలిపారు. పార్లమెంటులో ప్రధాని నరేంద్ర మోడీ పై ప్రతిపక్ష పార్టీ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అన్నారు.

కాంగ్రెస్ నేతలు రాజకీయ లబ్ధి కోసం విద్యార్థులను రెచ్చగొట్టి ప్రధాని ఇంటి ముందు ఆందోళనకు దిగారనిమండిపడ్డారు. గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఎలాంటి వ్యాఖ్యలు చేసినా బిజెపి పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. ప్రజలను తప్పుదారి పట్టించే రాజకీయాలను సహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాదన్న, కంపాటి భగత్ రెడ్డి, తూముకుంట అంజి,లక్ష్మణ్ గౌడ్,ఖుషీ,మహేష్, భీమన్న,వర్మ, శ్రీకాంత్ తదితరులు పాలుగొన్నారు.

# ఆగస్టు 1 మహాధర్నా పోస్టర్ విడుదల

- ఉపాధ్యాయులంతా పాల్గొనాలని పిలుపు
- మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించిన గౌరవ అధ్యక్షురాలు విజయవర్ధిని




**చిన్నంబావి, జూలై 23 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పిలుపుమేరకు ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆగస్టు 1న నిర్వహించనున్న మహాధర్నా పోస్టర్‌ను గురువారం చిన్నంబావి మండలంలోని జెడ్పీహెచ్ఎస్ దగడ పాఠశాలలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు పవన్ కుమార్, నర్సింగ్ రావు, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఒరే కరుణాకర్, మహిళా అధ్యక్షురాలు శివలీల, కాంప్లెక్స్ కో-కన్వీనర్లు రవి, రాజు, కోశాధికారి నరేందర్, సభ్యులు అనిత, సరిత, మస్రీన్, అనూష, దేవమ్మ, కవిత, బి.కవిత, ఉమావతి, పార్వతి, వెంకట స్వామి, నెహ్రూ, రామస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీజేవైఎం బలోపేతానికి కృషి బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కురుమిద్ద యాదగిరి



**వెల్దండ, జూలై 23 (జనంసాక్షి):** వెల్దండ మండల కేంద్రంలోని భారతీయ జనతా యువమోర్చా బలోపేతానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బాణావత్ అరున్ కుమార్ దళిత మోర్చా అధ్యక్షులుగా కొమ్ము రామకృష్ణను అన్నారు. మండల పార్టీ ఆధ్వర్యంలో జాతీయ నాయకులు మంగ్య నాయక్ మరియు మండల అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యంలో వెల్దండ మండల బీజేవైఎం అధ్యక్షులుగా బాణావత్ అరుణ్ కుమారును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ జంగయ్య యాదవ్ సింగల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి జంగయ్య వార్డు నెంబర్ సభ్యులు యువ నాయకుడు కంఠం రవి పాల్గొన్నారు.

# ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి



**తెలకపల్లి, జులై 23 (జనంసాక్షి):** ప్రభుత్వం అందిస్తున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీసీ వసతిగృహంలో విద్యార్థులకు ప్రభుత్వం నుంచి మంజూరైన ఉచిత నోట్‌బుక్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వినియోగించుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల కొరకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ , నూతన పాఠశాల భవనాలు ఏర్పాటు చేసి ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వారణాసి శ్రీనివాసులు, నాయకులు రాజేందర్, కొమ్ము ఆనంద్, బారిగారి లక్ష్మణ్, బీసీ వసతిగృహం వార్డెన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతల

# ఏర్పాటుతోనే భూగర్భ జలాల పరిరక్షణ

- మున్సిపల్ కమిషనర్ గిరీష్



**జడ్చర్ల, జులై 23 (జనంసాక్షి):** ఇంకుడు గుంతల ఏర్పాటుతోనే భూగర్భ జలాల పరిరక్షణ జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ గిరీష్ పేర్కొన్నారు. జడ్చర్ల మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో గురువారం ఉదయ మెమోరియల్ హైస్కూల్‌లో వర్షపు నీటి నిల్వ మరియు ఇంకుడు గుంతల ప్రాముఖ్యతపై విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ గిరీష్ మాట్లాడుతూ.. వర్షపు నీరు వృథాగా పోకుండా ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని, దాని ద్వారానే భూగర్భ జలాలు పెరిగి భవిష్యత్తులో తాగునీటి సమస్య ఉండదని తెలిపారు. వర్షపు నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాల మనుగడకు ఇది ఎంతో కీలకమన్నారు. విద్యార్థులు ఈ అంశంపై తమ చుట్టుపక్కల ప్రజల్లో అవగాహన కల్పించి సమాజంలో చైతన్యం తేవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు అశోక్ (ఈఈ), కృష్ణయ్య, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్, పాఠశాల కరస్పాండెంట్ వీణ శివకుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుతో

# రైతులకు నిరంతర ఆదాయం



**తెల్కపల్లి, జులై 23 (జనంసాక్షి):** ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా ప్రతినెలా స్థిరమైన ఆదాయాన్ని అందించే లాభదాయక పంట అని జిల్లా ఉద్యాన శాఖ అధికారి వెంకటేశం తెలిపారు. గురువారం తెల్కపల్లి మండల పరిధిలోని ఆలేరు, పెద్దూరు గ్రామాల్లో ఆయిల్ పామ్ మొక్కల నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం ఒక్క మొక్క ధర రూ.20 ఉండగా, ఎకరానికి 50 మొక్కలు నాటుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగులో అధిక కూలీల అవసరం ఉండదని, కోతుల బెడద వంటి సమస్యలు కూడా తక్కువగా ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం ఒక టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ.23,700 ఉండటంతో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం తరఫున ఎకరానికి ఏడాదికి రూ.4,200 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ విస్తరణ అధికారులు దేవేందర్, కొండలు, కంపెనీ అధికారి జస్వంత్, రైతులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచులను

# పరామర్శించిన గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి,జూలై 23(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి శ్రీనివాస్ రెడ్డి మార్చాల గ్రామ మాజీ సర్పంచులు దేశం అల్వాల్ రెడ్డి,వట్టేపు కృష్ణయ్యలను పరామర్శించారు.మార్చాల గ్రామ అభివృద్ధికి కృషి చేసిన మాజీ సర్పంచ్ దేశం అల్వాల్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా, మాజీ సర్పంచ్ వట్టేపు కృష్ణయ్య కాలికి గాయమైన విషయం కార్యకర్తల ద్వారా తెలుసుకున్న గోలి శ్రీనివాస్ రెడ్డి వారి నివాసాలకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఇద్దరికీమనోధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మార్చాల సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి,కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం, వెల్దండ మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, వెల్దండ వైస్ ఎంపీపీ గోకమల్ల అనిల్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ చేపల చెరువు నిర్మాణాన్ని పరిశీలించిన అధికారులు

- రైతుల సమస్యలపై వెంటనే స్పందించిన కలెక్టర్

**నర్వ, జూలై 23(జనంసాక్షి):** మండల కేంద్రంలో వివాదాస్పదంగా నిర్మిస్తున్న చేపల చెరువుపై గ్రామస్తులు చేసిన ఫిర్యాదుతో అధికార యంత్రాంగం స్పందించింది. చేపల చెరువునిర్మాణం వల్ల భవిష్యత్తులో గ్రామ ప్రజలు,రైతులు,పంట పొలాలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.గ్రామస్తుల ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా మత్స్యశాఖ,ఇరిగేషన్ శాఖ,నర్వ తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది చేపల చెరువు నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. జిల్లా మత్స్యశాఖ జూనియర్ అసిస్టెంట్ నాగరాజు,ఫీల్డ్ ఆఫీసర్ వర్ధన్,ఇరిగేషన్ శాఖ డీఈ నాయిముద్దీన్,నర్వ మండల తహసీల్దార్ మల్లారెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.ఈసందర్భంగా గ్రామస్తులు అధికారులకు సమస్య తీవ్రతను వివరించారు.చేపల చెరువు నిర్మాణం వల్ల నర్వ పెద్ద చెరువుకు వచ్చే సహజ నీటి ప్రవాహానికి అడ్డంకి ఏర్పడితే, ఉంద్యేకోడ్ గ్రామానికి చెందిన రైతుల పొలాలు నీట మునిగే ప్రమాదం ఉందని తెలిపారు. దీంతో ఆయాగ్రామాల రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని వివరించారు. వానాకాలం సమయంలో నర్వ పెద్ద చెరువుకు నీరు చేరకపోతే నర్వ గ్రామరైతులకు చాలా ఇబ్బందులు ఏర్పడ తాయని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.నర్వ పెద్ద చెరువు నిండిన అనంతరం నీరు యాంకి చెరువుకు వెళ్తుందని, నర్వ చెరువుకే నీరు రాకపోతే యాంకి చెరువుకు కూడా నీరు చేరక యాంకి గ్రామ రైతులు



ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. చేపల చెరువు నిర్మాణం పూర్తయితే అందులోని వ్యర్థ నీరు బయటకు వెళ్లే మార్గం లేక చివరకు నర్వ పెద్ద చెరువులోకే చేరే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆ వ్యర్థ నీరు నర్వ చెరువులోకి చేరితే నర్వ, యాంకి గ్రామాల చెరువులు కలుషితమై, ప్రజలకు రైతులు,పశువులు, పంటలకు తీవ్ర ఇబ్బందులు కలిగే ప్రమాదం ఉందని వివరించారు. ఒక్కరి ప్రయోజనం కోసం మూడు గ్రామాల ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదు ర్కొనే పరిస్థితి ఏర్పడకుండా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరారు. ఈ సందర్భంగా అధికారులు నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించి, చేపల చెరువు కు సంబంధించిన వివరాలను సేకరించారు.నిర్మాణానికి సంబంధించిన పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలిపారు.నివేదిక ఆధారంగా ఉన్నతాధికారులు ఇచ్చే ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# సేవా కార్యక్రమాలతో టీజేఏ 12వ ఆవిర్భావ వేడుకలు

- రోగులకు పండ్ల పంపిణీ.. సీనియర్ జర్నలిస్టులకు ఘన సన్మానం

**కల్వకుర్తి,జూలై 23,(జనంసాక్షి):** తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ)12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో సేవా కార్యక్రమాలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి,సీనియర్ జర్నలిస్టులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్టు ప్రహ్లాద్,నాగర్‌కర్నూల్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు దస్తగిరి,ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెం డెంట్ డా. శివరాం,శ్యామ్‌సుందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఆసుపత్రిలోని రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం పండ్లు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

తర్వాత నిర్వహించిన సమావేశంలో సీనియర్ జర్నలిస్టు ప్రహ్లాద్‌తో పాటు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు దస్తగిరిని టీజేఏ నాయకులు శాలువాల తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడిన వారు ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా బాధ్యత ఎంతో ముఖ్యమని అన్నారు.జర్నలిస్టుల సంక్షేమం, అక్రిడిటేషన్,బీమా,ఆరోగ్య భద్రత,సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు.

జర్నలిస్టుల ఐక్యతే సంఘానికి బలమని,ప్రతి సభ్యుడు సంఘ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీజేఏ నాయకులు మహమ్మద్ యూసుఫ్ బాబా, ప్రసాద్ గౌడ్,తస్లీమొద్దీన్, చిగుళ్లపల్లి మధు, యాదగిరి, హాసన్, అశోక్ గౌడ్, బాల్‌రాజు, ఆవ గణేష్, హబీబ్, కంఠం దామోదర్,పాండు బాలచందర్,బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా టీజేఏ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని పలువురు అభినందించారు.

## మెడిసిటీ హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**చేర్యాల, జులై 23 (జనంసాక్షి):** రాంపూర్ గ్రామంలో మెడిసిటీ హాస్పిటల్ ఘన్ పూర్, మేడ్చల్ గారి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ చెట్టే కొమురయ్య ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ పాలక వర్గ సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీపీ, షుగర్, కంటి పరీక్షలతో పాటు చెవి,ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనథులు, థైరాయిడ్ గడ్డలు,గర్భసంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు,చర్మ సమ స్యలు, మోకాళ్ళ నొప్పులు,నడుము నొప్పులు, నరాల సమస్యలు, కిడ్నీసమస్యలు, ఊపిరితిత్తుల సమస్యలు ,ఆక్సిడెంట్ లో వేసిన రాడ్స్ తీసివేత వంటి సమస్యలకు సంబంధిత డాక్టర్లు గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించారు. అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చెట్టే కొమురయ్య మాట్లా డుతూ.. రానున్న రోజుల్లో రాంపూర్ గ్రామాన్ని మరిన్ని సార్లు సందర్శించి గ్రామ ప్రజలకు ఆరోగ్యపరమైన సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడిసిటీ హాస్పిటల్ డాక్టర్ల బృందం,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిరుత పంజా.. బర్రెదూడ బలి

- గండీడ్ మండలం కొండాపూర్‌లో ఘటన.. రైతుకు ఆర్థిక నష్టం



**గండీడ్, జూలై23 (జనంసాక్షి):** గండీడ్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో చిరుతపులి దాడికి బర్రె దూడ మృతి చెందడంతో గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు.అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉన్న గ్రామాల్లో చిరుత సంచారం పెరుగుతుండటంతో రైతులు,పశుపోషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అటవీశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..కొండాపూర్ గ్రామానికి చెందిన రైతు గొల్ల చిన్న వెంకటయ్య బుధవారం సాయంత్రం పొలం పనులు ముగించుకుని పశువులను పాకలో కట్టివేసి ఇంటికి వెళ్లాడు.అర్ధరాత్రి సమయంలో సమీపంలోని బొందగుట్ట అటవీ ప్రాంతం నుంచి వచ్చిన చిరుతపులి పాకలోకి ప్రవేశించి బర్రె దూడపై దాడి చేసింది.తీవ్ర గాయాలతో దూడ అక్కడికక్కడే మృతి చెందింది.గురువారం ఉదయం పశువుల వద్దకు వెళ్లిన రైతు దూడ మృత దేహాన్ని చూసి కన్నీరుమున్నీరయ్యాడు.ఘటనపై అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా వారు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీ లించారు. బర్రె దూడ చిరుత దాడిలోనే మృతి చెందినట్లు ప్రాథమికంగా నిర్ధారించినట్లు అటవీశాఖ అధికారులు శ్రీకాంత్,ఉదయ్,ఈశ్వర్, తెలిపారు. చిరుత సంచారంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్న నేపథ్యంలో అటవీశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుని,రైతుకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# స్వల్ప కాలిక పంటలు సాగు చేసుకోవాలి

- మండల వ్యవసాయ శాఖ అధికారి రాజశేఖర్

**మల్దకల్, జూలై 23(జనంసాక్షి):** ఎల్ నినో వలన వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మల్దకల్ మండలంలోని గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. రైతులు ఆరుతడి పంటలను సాగుచేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రాజశేఖర్ సూచించారు. గురువారం మల్లకల్ మండలం పెద్దొడ్డి గ్రామ సభలో రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. రైతులు వరికి ప్రత్యామ్నాయంగా జొన్న, వేరుశనగ,రాగి,కొర్ర, మొక్కజొన్న మిశ్రమ పంటలు, ఆయిల్ పామ్ వంటి పంటలను సాగుచేయాలని సూచించారు.బిందు సేద్యం తుంపర సేద్యం వలన ఉపయోగించాలని చెప్పడం జరిగింది. జల సంరక్షణ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అనంతరం స్వల్పకాలిక పంటల సాగు, నీటి కుంటల నిర్మాణం, ఇంకుడు గుంతల ఏర్పాటు భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు భూ ఆధార్ కార్డ్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని రైతులకు సూచించారు.ఈ సభలో వ్యవసాయస్తానాధికారులు పంచాయతీలు పంచాయతీ సెక్రెటరీలు,సర్పంచులు రైతులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర చీఫ్ అరెస్టును ఖండించిన బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి

**నారాయణపేట, జూలై 23(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ దేశంలో అరాచకం సృష్టిస్తున్నదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు.ప్రధాని నరేంద్ర మోడీ నివాసం వద్ద జరుగుతున్న అరాచకాన్ని ఖండిస్తూ, రాష్ట్రంలో శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావును ఇతర బిజెపి నాయకులను అరెస్ట్ చేయడం అత్యంత హేయమైన చర్య అని తీవ్రంగా



ఖండించారు.ఇది ముమ్మాటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ పిరికిపంద చర్య అని, ఒకవైపు ఢిల్లీలో ప్రజాస్వామ్యం ముసుగులో విధ్వంసాలు సృష్టిస్తూ, రాష్ట్రంలో మాత్రం పోలీసుల అండతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూడటం కాంగ్రెస్ పార్టీ నియంతృత్వానికి, ద్వంద్వ వైఖరికి నిదర్శనం అని బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి దుయ్యబట్టారు.పోలీసు నిర్బంధాలతో, అక్రమ అరెస్టులతో బిజెపి నాయకులను, కార్యకర్తల ను ఎవరూ భయపెట్ట లేరనీ,కాంగ్రెస్ అప్రజాస్వా మిక, అరాచక విధానాలపై బిజెపి పోరాటం ఆగదు అని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీకి త్వరలోనే ప్రజలే బుద్ధి చెబుతా రని హెచ్చరించారు.

## ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన నూతన ఎంఈఓ

- ఎంఈఓను సన్మానించిన ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు



**రేవల్లి, జూలై 23 (జనంసాక్షి):** రేవల్లి మండలానికి నూతనంగా నియమితులైన మండల విద్యాశాఖాధికారి వర ప్రసాదరావు బుధవారం మండలంలోని తల్పునూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఉదయం పాఠశాలకు చేరుకున్న మండల విద్యాధికారి తరగతి గదులను పరిశీలించి, విద్యార్థుల హాజరు శాతం, మధ్యాహ్న భోజన నాణ్యత, పాఠ్య పుస్తకాల పంపిణీ, మరుగుదొడ్ల పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం వంటి అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి పాఠాలపై వారి అవగాహనను పరీక్షించారు. ఉపాధ్యాయుల హాజరు పట్టిక, పాఠ్య ప్రణాళిక లు, ప్రగతి నివేదికలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సందర్భంగా నూతన ఎంఈఓ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులపై ఉపాధ్యాయులు గల ప్రధాన బాధ్యతలను ఆయన వివరించారు. ప్రతి విద్యార్థికి విషయాన్ని సులభంగా అర్థమయ్యేలా బోధించాలి. పిల్లల్లో సృజనాత్మకతను, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

అనంతరం గ్రామస్తులు నూతనంగా నియమించబడిన మండల విద్యాధికారిని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, ఎస్ ఎం సి సభ్యులు, గ్రామస్తులు కలిసి నూతన ఎంఈఓ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## సర్ ప్రక్రియకు అందరూ సహకరించాలి



**వెల్దండ, జూలై 23 (జనంసాక్షి):** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేసి,అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.గురువారం పోతేపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యంతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి, బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ)లకు పలు సూచనలు చేశారు. మరో పది రోజుల్లో ఓటరు జాబితా డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.అర్హులైన ఒక్క ఓటు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణ, చిరునామా మార్పులు, ఇతర అభ్యర్థనలను నిర్ణీత గడువులోగా పూర్తిచేసి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు తెలిపారు.ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రసిడెంట్లు,మాజీ ఎంపీపీలు, తాజా మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీలు, తాజా మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా కబడ్డీ అసోసియేషన్

## చైర్మన్‌గా గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి ఎంపిక



**మక్తల్, జూలై 23 (జనంసాక్షి):** జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ గా మక్తల్ కు చెందిన సీనియర్ నాయకులు బికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ గవినోళ్ళ బాలకృష్ణ రెడ్డి ఎంపికయ్యారు. గురువారం జిల్లా కేంద్రం నారాయణపేటలో జరిగిన కబడ్డీ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీ ఎంపికపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లాలో క్రీడల అభివృద్ధి కోసం ప్రముఖ సంఘ సేవకులు బికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి అత్యంత సన్నిహితులు గవినోళ్ళ బాలకృష్ణారెడ్డిని కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ గా ఎన్నికైన గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ తనను జిల్లా చైర్మన్‌గా ఎన్నుకున్న అసోసియేషన్ సభ్యులు క్రీడాభిమానులు వ్యాయామ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు .జిల్లాలో క్రీడల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా గ్రామీణ క్రీడ అయినటువంటి కబడ్డీ క్రీడల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. స్థానికుడు రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో జిల్లాలలో క్రీడల అభివృద్ధి కోసం అవసరమైన నిధులను తీసుకువస్తామన్నారు. జిల్లా కేంద్రం నారాయణపేట తో పాటు మక్తల్‌లోను నూతన స్టేడియం నిర్మాణానికి ఇప్పటికే నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రాల్లోనూ క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు అవసరమైన నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజా ప్రభుత్వం క్రీడా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. జిల్లాలో క్రీడల అభివృద్ధి క్రీడా కారుల కోసం తనవంతుగా కృషి చేస్తానని గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

## ఉదయ్ ఆర్మీ అకాడమీని సందర్శించిన నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్, జూలై 23 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మిషన్ కాంపౌండ్ వెనుక ఉన్న ఉదయ్ ఆర్మీ అకాడమీని ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి సందర్శించి, శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మమేకమయ్యారు. వారి లక్ష్యాలు, శిక్షణ విధానం గురించి తెలుసుకుని, విద్యార్థులతో కలిసి రన్నింగ్ చేస్తూ వారిలో దేశభక్తి, ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంపొందించారు. ఈ సందర్భంగా అకాడమీ నిర్వాహకులు శిక్షణ కోసం ప్రత్యేక గ్రౌండ్ అవసరాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఇప్పటికే స్టేడియం మంజూరైందని, తగిన స్థలాన్ని పరిశీలిస్తున్నామని, త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఉదయ్ ఆర్మీ అకాడమీ ఇప్పటికే విశేష విజయాలను నమోదు చేసింది. గతంలో ఇక్కడ శిక్షణ పొందిన 39 మందిలో 37 మంది భారత ఆర్మీలో ఎంపిక కాగా, ప్రస్తుతం 100 మంది విద్యార్థులు దేశ సేవే లక్ష్యంగా కఠిన శిక్షణ పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్, కౌన్సిలర్ మాధవి రాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన విద్యే లక్ష్యం



- **అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

**జడ్చర్ల, జులై 23 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అత్యుత్తమ నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పేర్కొన్నారు. జడ్చర్ల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కోసం ఏర్పాటు చేసిన మూడు రోజుల సమగ్ర సేవా-అంతర్గత ఉపాధ్యాయ శిక్షణ గురువారం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) మధుసూదన్ నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి శిక్షణను ప్రారంభించి మాట్లాడారు. అంతకుముందు, ఆయన జడ్చర్ల, మిడ్జిల్ మండలాల్లోని పలు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి, పాఠశాలల నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం సంబంధిత మండల విద్యాశాఖ అధికారులతో కలిసి ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిరంతరం తమ బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని, విద్యార్థులలో అభ్యాస ఫలితాలపెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. శిక్షణా శిబిరంలో నేర్చుకున్న నూతన బోధనా మెళకువలను ప్రత్యక్షంగా తరగతి గదిలో అమలు చేసి, ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. మూడు రోజుల పాటు కొనసాగనున్న ఈ శిక్షణలో నూతన బోధనా విధానాలు, విద్యార్థులలో అభ్యాస ఫలితాల మెరుగుదల, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ ( ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యాజ్ఞానం) తదితర కీలక అంశాలపై ఉపాధ్యాయులకు సమగ్ర శిక్షణ ఇస్తారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఐ. విజయకుమారి, జడ్చర్ల మండల విద్యాశాఖ అధికారి మంజులా దేవి, రిసోర్స్ పర్సన్లు జ్ఞానేశ్వర్, నరేష్, మల్లికార్జున్, విజయలక్ష్మి, సీఆర్పీలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నకిలీ డీఏపీ దందాపై పోలీసుల కొరడా

- **కల్వకుర్తిలో 24.5 క్వింటాళ్ల నకిలీ కోరమండల్ డీఏపీ ఎరువుల స్వాధీనం**
- **అశోక్‌రెడ్డిపై కేసు నమోదు.. రైతులు అప్రమత్తంగా ఉండాలి**
- **డీఎస్పీ సాయిరెడ్డివెంకటరెడ్డి సూచన**



**కల్వకుర్తి, జూలై 23,(జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం లింగసానిపల్లి గ్రామంలో నకిలీ డీఏపీ ఎరువుల అక్రమ రవాణాపై పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన మెరుపు దాడిలో 24.5 క్వింటాళ్ల నకిలీ కోరమండల్ డీఏపీ ఎరువులను స్వాధీనం చేసుకున్నారు. రైతులకు నకిలీ ఎరువులు విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం అందడంతో వ్యవసాయ శాఖ అధికారులు పోలీసులకు సమాచారం ఇవ్వగా, వెంటనే దాడి నిర్వహించి ఎరువులను స్వాధీనం చేసుకున్నారు.ఈ వ్యవహారంలో రైతులకు నకిలీ డీఏపీ ఎరువులు సరఫరా చేస్తున్న అశోక్‌రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ అక్రమ వ్యవహారంలో మరెవరైనా ప్రమేయం ఉన్నారా అనే కోణంలో కూడా విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

ఈ సందర్భంగా డీఎస్పీ సాయిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని నకిలీ ఎరువులు, పురుగు మందులు విక్రయించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. అలాంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు తప్పనిసరిగా లైసెన్స్ పొందిన ఎరువుల విక్రయ కేంద్రాల్లోనే ఎరువులు కొనుగోలు చేయాలని, ప్రతి కొనుగోలుకు బిల్లు తీసుకోవాలని సూచించారు. ఎరువుల నాణ్యతపై అనుమానం వచ్చిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు లేదా సమీప పోలీసు అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

వ్యవసాయ శాఖ అధికారి సురేష్ మాట్లాడుతూ నకిలీ ఎరువుల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఎరువుల సంచులపై ఉన్న తయారీ సంస్థ వివరాలు, బ్యాచ్ నంబర్, సీల్, ఇతర గుర్తింపులను పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేయాలని సూచించారు. ఈ వివరాలను డీఎస్పీ సాయిరెడ్డి వెంకటరెడ్డి, సీఐ భీమ్‌కుమార్, ఎస్సై కురుమూర్తి, వ్యవసాయ శాఖ అధికారి సురేష్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. రైతుల ప్రయోజనాలకు విఘాతం కలిగించే అక్రమాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, నకిలీ ఎరువుల వ్యాపారంపై మరిన్ని దాడులు చేపడతామని అధికారులు స్పష్టం చేశారు.

### కేంద్ర విద్యాశాఖ మంత్రి

## ధర్మేందర్ ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి



**అమరచింత, జూలై 23 (జనంసాక్షి):** గురువారం అమరచింత రాజీవ్ గాంధీ చౌరస్తా దగ్గర తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మత్స్య శాఖ క్రీడలు మరియు యువజన శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారం అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ గీత పారిశ్రామిక సహకార సంస్థ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ సూచన మేరకు గురువారం నాడు అమరచింత కాంగ్రెస్ పార్టీ మండల కేంద్రంలో నీట్ పరీక్ష పేపర్ లిక్ చేసిన కేంద్ర ప్రభుత్వం ఎడ్యుకేషన్ మినిస్టర్ ధర్మేధర్ ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని. నీట్ విద్యార్థులు ఢిల్లీ లోని జంతర్ మంతర్ దగ్గర నీట్ పేపర్ వ్యవహారంలో న్యాయం కోరుతూ శాంతియుతంగా నిరసన చేస్తుండగా విద్యార్థులపై పోలీసులు లాటి చార్జీను సరైనది కాదు పీఎం నరేంద్ర మోదీ ఇంటిముందు ధర్నా చేస్తుండగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యంపై దాడి అని మండిపడ్డారు.

దేశంలోని ప్రజలకు వచ్చే ఆరోగ్య సమస్యలను నయం చేసే డాక్టర్ కోర్స్ కు సంబంధించిన నీట్ పరీక్ష పేపర్ లిక్ చేయడం ద్వారా అనేకమంది విద్యార్థు లు మానసికంగా పేద విద్యార్థులపై దౌర్జన్యాన్ని మరియు లాఠీచార్జిలను చేయడం ఏమిటి, అని ప్రశ్నించారు. విద్యార్థులు నాయకుల పిల్లలు ఉంటే ఎవరైనా ఉంటే ఇలానే దాడి చేస్తారా అని ప్రశ్నించారు.

కేంద్ర ఎడ్యుకేషనల్ మినిస్టర్ ధర్మేధర్ ప్రధాన్ ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా కార్యదర్శి రమేష్ ముదిరాజ్ అమరచింత పట్టణ అధ్యక్షులు రవికాంత్ కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా నాయకులు మహేందర్ రెడ్డి జింక రవి యాదవ్ కౌన్సిలర్ రాములు వనిత ప్రకాశం కో ఆప్షన్ సభ్యులు వివిధ గ్రామాల సర్పంచులు శివ శ్రీనివాసులు ఉప సర్పంచ్ శ్రీధర్ రెడ్డి మహేష్ నాయక్ మాజీ జెడ్పిటిసి సభ్యులు వెంకటయ్య మార్కెట్ డైరెక్టర్ కమలాకర్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హనుమంతు నాయక్ గ్రామ అధ్యక్షులు జగన్ రెడ్డి బిసి రెడ్డి వెంకటయ్య ప్రవీణ్ రెడ్డి మోహన్ రెడ్డి వెంకట్ రెడ్డి విజయ్ శంకర్ బాబు దాసు మైపాల్ ముని మహమూద్ వీరేష్ గౌడ్ రాకేష్ గౌడ్ సత్య రెడ్డి బాలరాజు ఇమ్మానియేల్ సురేందర్ రెడ్డి కృష్ణ నాయక్ శాంతి కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్‌వేర్ పేరుతో జర్నలిస్టుల రాయితీకి కోత.. ఆర్టీసీకి వినతి



**నారాయణపేట, జూలై 23 (జనంసాక్షి):** జర్నలిస్టులకు తెలంగాణ ఆర్టీసీ కల్పిస్తున్న మూడో వంతు (1/3) ప్రయాణ రాయితీ క్షేత్రస్థాయిలో పూర్తిగా అమలు కావడం లేదని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ఆర్టీసీ డిపోలో డిప్యూటీ ఆర్‌ఎం జగన్, డీఎం రాంమోహన్‌కు వినతిపత్రం అందజేసి, టికెట్ మిషన్లలోని సాఫ్ట్ వేర్ లోపాలను వెంటనే సరిచేయాలని కోరారు.
జిల్లా అధ్యక్షుడు కలాల్ ఆనంద్‌కుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు వారధి నవీన్‌కుమార్, టెంజు జిల్లా అధ్యక్షుడు అవుటి రాజశేఖర్ మాట్లాడుతూ, జర్నలిస్టు పాస్‌పై 1/3 రాయితీ ఉన్నప్పటికీ టికెట్ జారీ సమయంలో అది పూర్తిగా వర్తించడం లేదన్నారు. టిమ్ (టికెట్ ఇష్యూయింగ్) మిషన్లలో సాఫ్ట్‌వేర్ లోపాల వల్ల అదనపు చార్జీలు వసూలవుతున్నాయని, పాస్‌లో చూపే రాయితీకి టికెట్‌లో వసూలయ్యే మొత్తానికి వ్యత్యాసం ఉంటోందని తెలిపారు.
ఈ సమస్యతో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల జర్నలిస్టులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. వార్తల సేకరణ కోసం ప్రతిరోజూ మండల, జిల్లా కేంద్రాలకు ఎక్స్‌ప్రెస్, ఎలక్ట్రిక్ బస్సుల్లో ప్రయాణించాల్సి రావడంతో నెలవారీగా ప్రయాణ వ్యయం గణనీయంగా పెరుగుతోందన్నారు. సాంకేతిక లోపాల కారణంగా కండక్టర్లు, జర్నలిస్టుల మధ్య అనవసర వివాదాలు తలెత్తుతున్నాయని, మిషన్‌లో ఉన్న చార్జీ ప్రకారమే టికెట్ ఇవ్వాల్సి వస్తోందని కండక్టర్లు చెబుతున్నారని వివరించారు.
రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోల్లో ఒకే విధమైన రాయితీ అమలు విధానం ఉండాలని, జర్నలిస్టు పాస్ నమోదు చేసిన వెంటనే రాయితీ ఆటోమేటిక్‌గా వర్తించేలా సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కండక్టర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు, శిక్షణ ఇవ్వడంతో పాటు డిపో స్థాయిలో ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం, ఆర్టీసీ ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు అనంతరాము, డి.నారాయణ, వినోద్, శ్రీధర్ రావు, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విగ్రహ పునఃప్రతిష్ఠ వేడుకలు



**గుండుమాల్, జూలై 23 (జనంసాక్షి):**
గుండుమాల్ మండల కేంద్రంలోని వందల ఏళ్ల చరిత్ర కలిగిన కోట మైసమ్మ పురాతన ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ ఆలయాని పూర్తిగా ధ్వంసం చేసి, అదే స్థలంలో నూతన ఆలయాన్ని నిర్మించారు. నూతన ఆలయంలో కోట మైసమ్మ విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోట మైసమ్మ నూతన ఆలయం ను సుంకిరెడ్డి కుటుంబ సభ్యులు అయిన పద్మ రెడ్డి, దామోదర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సురేష్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో తమ సొంత ఖర్చులతో నూతన ఆలయాన్ని నిర్మించి, కోటకు గ్రామ ప్రజలకు ఎన్నో ఏళు ్లగా రక్షణగా నిలుస్తూ వస్తుందన్నారు. ఎన్నో ఏళ్ల నుండి వస్తున్న అనవాయితుల ప్రకారం ప్రతి సంవత్సరం మైసమ్మను భక్తి శ్రద్ధలతో పూజిస్తున్నాము అని తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఆలయంలోని మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలోని గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తు, గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది.

## నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి



**జడ్చర్ల, జులై 23 (జనంసాక్షి):** నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తూ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ ఆదేశాల మేరకు గురువారం జడ్చర్లలో కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై ఢిల్లీలో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, జడ్చర్లలోని పాత బజార్ గాంధీ చౌరస్తా నుండి నేతాజీ చౌరస్తా వరకు కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం దేశంలోని విద్యార్థి లోకానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వం ఆయన్ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాట మాడకుండా నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా కాంగ్రెస్ మహాధర్నా

- ప్రధాని, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి



**తెల్కపల్లి, జులై 23, (జనం సాక్షి):** నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రం లోని నెహ్రూ చౌరస్తాలో మహాధర్నా నిర్వహించారు. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆరోపించారు. గత పదేళ్లలో పలుమార్లు పరీక్షల పేపర్లు లీక్ అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. లీకేజీ ఘటనపై సీబీఐతో సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, డిప్యూటీ సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వెంటనే అమలు చేయాలి

- బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి
- బిజెపి ఆధ్వర్యంలో నిరసన తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేత



**ఉర్కొండ, జూలై 23, ( జనం సాక్షి)::;** రైతుల సంక్షేమం కోసం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుని తహసిల్దార్ యూసుఫ్ అలీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ వర్షాలు సరిగా కురవక పంటలు నష్టపోతున్న రైతులను ఆదుకునేందుకు ఫసల్ బీమా యోజన అమలు తప్పనిసరి అని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పథకాలను రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో అమలు చేయడం లేదని ఆరోపించారు. రైతులకు న్యాయం జరిగే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. రైతుల హక్కులను పరిరక్షించేందుకు బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉద్ధృతం చేస్తామని ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజేందర్ గౌడ్, లక్ష్మారెడ్డి, ధర్మేందర్ రెడ్డి, ఓర్సు ఆంజనేయులు, పరశురాం, రేపాని శీను, కానుగుల బుచ్చయ్య, కొమ్ముశీను, సందీప్ కుమార్, రాములు, రామాంజనేయులు, ఆంజనేయులు, బ్రహ్మచారి పాల్గొన్నారు .

## పేదల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది

- కల్వకుర్తి శాసనసభ్యులు: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**వెల్దండ, జూలై 23 (జనంసాక్షి):** పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. హైదరాబాదులోని తన నివాసంలో గురువారం వెల్దండ మండలం చెర్కూర్ గ్రామానికి చెందిన జాల యాదమ్మకు రూ.60 వేలు, రాగాయిపల్లి రామస్వామికి రూ. 41 వేల చొప్పున మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ పథకంతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు హరికిషన్ నాయక్, సర్పంచ్ గన్యా నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాజశేఖర్, కృష్ణ, పలువురు ప్రజా ప్రతినిధులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు పప్పులు చిరు ధాన్యాలు సాగుచేయాలి

- వ్యవసాయ అధికారి అరవింద్



**అమరచింత, జూలై 23 (జనంసాక్షి):** గురువారం మండలం కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం దగ్గర రైతులు సాగు చేసుకోవడానికి ప్రస్తుతం వానకాలం సీజన్లో పసిఫిక్ మహాసముద్రంలో జరిగిన మార్పుల కారణంగా ఉష్ణోగ్రత మరియు గాలిలో వచ్చిన వ్యత్యాసాల కారణంగా ఆశించిన మేరకు రుతుపవ నాలు రాకపోవడంతో వర్షాలు సరిగా లేకపోవడంతో ఎల్‌నీలో లాంటి అత్యవ సర పరిస్థితి ఏర్పడింది రైతులు విత్తనాలు మరి పండించే పంటలు వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా పప్పుదినుసుల పంటలను సాగు చేయాలని అందులో ప్రధానంగా కంది మినిమం పెసర ఆముదము వంటి పంటలు సాగు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి అంజనేయులు రైతులను ఉద్దేశించి మాట్లాడారు ఎక్కువగా సాగునీటి పెట్టి సాగుచేసే పంటలు అయినటు వంటి వరి చెరుకు పంటలను తగ్గించుకొని తక్కువగా నీటితో పండే పంటలైనటువంటి ఈ చిరుధాన్యాలు పప్పు దినుసులు నూనె గింజలు వంటి అధిక దిగుబడి నిచ్చే రకాలైన సాగుచేసుకొని తక్కువ నీటితో తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అరవిందు వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మి రైతులు మరియు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఎల్ఏలతో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సమీక్ష



**తెల్కపల్లి, జులై 23, (జనంసాక్షి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని వేగవంతంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో అన్ని గ్రామాల బీఎల్ఏలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ఇప్పటివరకు 86 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని, మిగిలిన దరఖాస్తుల నమోదును త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటరు వివరాల్లో మార్పులు, చేర్పులు, తొలగింపుల అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా బీఎల్‌వోలతో సమన్వయం చేసుకుని పని చేయాలని బీఎల్ఏలకు దిశానిర్దేశం చేశారు.
ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో పేరు నమోదు అయ్యేలా కృషి చేయాలని, ప్రక్రియలో పారదర్శకత పాటించాలని సూచించారు. అనంతరం ఇటీవల మరణించిన ఎంగారెడ్డి లక్ష్మమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని ఓదార్పు పలికారు. కుటుంబానికి తన పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి: కలెక్టర్ ప్రియాంక

రైతు శాస్త్రవేత్త డాక్టర్ సత్య నారాయణ మాట్లాడుతూ వివిధ పంటలలో సస్య రక్షణ చర్యల గురించి, అలాగే ఎల్ నినో వాతావరణ పరిస్థితుల్లో రైతులు చెప్పల్సిన చర్యల గురించి, నానో యూరియా నానో డి ఏ పి వాడకం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణపేట మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి, , జిల్లా వ్యవసాయ అధికారి సక్రియా నాయక్, ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా,శాస్త్రవేత్తలు ,గ్రోమోర్ అధికారి ఇతర అధికారులు, రైతులు మరియు గ్రోమోర్ కంపెనీ వారు పాల్గొన్నారు.


## జగ్గారెడ్డి - నిర్మల ఆధ్వర్యంలో సంగారెడ్డిలో 1000 మందితో మహా పాదయాత్ర



**సంగారెడ్డి, జులై 23 (జనంసాక్షి):** నీట్ పేపర్ లీకేజీ ఘటన బాధితులపై చర్యలు తీసుకోవాలంటూ... రాహుల్ గాంధీ చేసిన నిరసనలకు మద్దతుగా టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో గురువారం సంగారెడ్డి పట్టణంలో నల్ల బ్యాడ్జీలతో టీ షర్టులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రజల పక్షాన నిలుస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం ఆటవికపు చర్య అంటూ సంగారెడ్డిలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మండిపడ్డారు. తమ పార్టీ నేతలను నిర్బంధించి... పార్లమెంటులో గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆరోపించారు. నీట్ పరీక్ష రాసిన విద్యార్థులతో పాటు. రాహుల్ గాంధీకి మద్దతుగా పాదయాత్ర చేశారు. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా... నల్ల టీ షర్టు ధరించి సుమారు 1000 మంది ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. సంగారెడ్డి పట్టణం లోని క్లాసిక్ గార్డెన్స్ నుండి మొదలుకుని గంజి మైదాన్ వరకు 5 కిలోమీటర్ల మేర ర్యాలీ సాగింది. ప్లకార్డుల ప్రదర్శన, నినాదాలతో కార్యకర్తలు నిరసన ను హోరెత్తించారు.

## నకిలీ ఎరువులకు మోసపోవద్దు.. రైతులు అప్రమత్తంగా ఉండాలి

- అనుమతి ఉన్న దుకాణాల్లోనే ఎరువులు కొనుగోలు చేయాలి
- మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ సూచన



**ఉప్పునుంతల, జూలై 23 (జనంసాక్షి):**
వర్షాకాల పంటల సాగు సందర్భంగా నకిలీ, నాణ్యతలేని ఎరువుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఉప్పునుంతల మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ సూచించారు. కొందరు వ్యక్తులు వ్యవసాయ శాఖ అనుమతి లేకుండా గ్రామాల్లో రహదారుల పక్కన, తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేసి నకిలీ ఎరువులను విక్రయించే అవకాశం ఉందని తెలిపారు. అలాంటి వారి వద్ద ఎరువులు కొనుగోలు చేస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైతులు తప్పనిసరిగా వ్యవసాయ శాఖ అనుమతి పొందిన ఎరువుల దుకాణాల్లోనే ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రతి కొనుగోలుకు రసీదు తీసుకుని పంట పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే ఎరువుల సంచిపై తయారీ సంస్థ పేరు, విడత సంఖ్య, తయారీ తేదీ, గడువు తేదీ, నికర బరువు, గరిష్ట ధర వివరాలు స్పష్టంగా ఉన్నాయో లేదో పరిశీలించాలని చెప్పారు. సీల్ తెరిచిన సంచులు, అనుమానాస్పద ప్యాకింగ్ ఉన్న ఎరువులు లేదా మార్కెట్ ధర కంటే చాలా తక్కువ ధరకు విక్రయిస్తున్న ఎరువులను కొనుగోలు చేయరాదని సూచించారు. గ్రామాల్లో తిరుగుతూ లేదా వాహనాల ద్వారా విక్రయించే గుర్తు తెలియని వ్యక్తుల వద్ద ఎరువులు కొనుగోలు చేయవద్దన్నారు.
కొనుగోలు చేసిన ఎరువుల రసీదు, సంచి వివరాలను భద్రంగా ఉంచు కోవడం వల్ల నాణ్యత సమస్యలు తలెత్తితే చట్టపరంగా చర్యలు తీసుకునేం దుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా ఎరువుల విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలని రైతులను కోరారు.

# గద్వాల జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ పురోగతిని సమీక్షించిన జిల్లా ఎస్పీ

- బాల కార్మికులను పనిలో పెట్టుకునేవారిపై కఠిన చర్యలు



**గద్వాల నడిగడ్డ,జులై 23(జనంసాక్షి);** జోగులాంబ గద్వాల జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా జూలై 1 నుంచి చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్--12 కార్యక్రమం పురోగతిని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు సమీక్షించారు. కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా నిర్వహించిన 12వ ఆపరేషన్ ముస్కాన్ కోఆర్డినేషన్ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా రెండు ప్రత్యేక పోలీసు బృందాలు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈ బృందాలతో పాటు మహిళా, శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, కార్మిక శాఖ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు వెల్లడించారు.
18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకునే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గుర్తించిన బాలబాలికలను షెల్టర్ హోమ్‌లకు తరలిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు.14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే కేసులు నమోదు చేస్తామని,14 నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకున్న వారిని కౌన్సెలింగ్‌కు పిలుస్తామని తెలిపారు. బాలల భవిష్యత్తు పరిరక్షణే ఆపరేషన్ ముస్కాన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.
ఆపరేషన్ ముస్కాన్-12 లో 2026 జూలై 22 నాటికి జిల్లాలో మొత్తం రక్షించిన చిన్నారులు 85 మంది అని బాలురు 81, బాలికలు 4, రాష్ట్రానికి చెందిన పిల్లలు 67 మంది, ఇతర రాష్ట్రాలకు చెందిన పిల్లలు 18 మంది, నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లు 24. ఈ గణాంకాలు జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతూ గణనీయమైన ఫలితాలు సాధిస్తు న్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు.
ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్, డీసీఆర్‌బీ సీఐ టాటా బాబు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ సహదేవుడు, డీడబ్ల్యూఓ శాఖ అధికారి సునంద, డీసీపీఓ శాఖ నుంచి నరసింహనాయుడు, ఆర్డీఓ కార్యాలయం నుంచి డి.టి. విమోచన,డీఈఓ కార్యాలయం నుంచి జీసీడీఓ కర్రెప్ప, డీఎం హెచ్‌ఓ కార్యాలయం నుంచి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.రాజు, డీఎల్‌ఓ కార్యాలయం నుంచి సీనియర్ అసిస్టెంట్ అబ్రహం, చైల్డ్ హెల్ప్‌లైన్--1098 కోఆర్డినేటర్ శివలీల, ఆపరేషన్ ముస్కాన్ బృందం ఎస్సైలు ఆర్. శేఖర్,సురేష్, డీసీఆర్‌బీ ఎస్సై సుకూర్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జవహర్ నవోదయకు ఈనెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలి

గత ఏడాది 605 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారని, ఈ సంవత్సరం ఇప్పటివరకు 106 మంది ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు.విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసం, క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు, విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక విద్య, పోటీ పరీక్షల దిశగా ప్రత్యేక శిక్షణఅందించబడుతుందని తెలిపారు.దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ లోనేనిర్వహించబడుతుందని,ఎలాంటి దరఖాస్తు రుసుము లేదని స్పష్టం చేశారు. దరఖాస్తు చేసు కునే సమయంలో విద్యార్థి ఫోటో, సంతకం, ఆధార్, జనన ధ్రువీకరణ పత్రం, చదువుతున్న పాఠశాల ధ్రువీకరణ పత్రం,నివాస ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ పత్రం, వికలాంగుల ధ్రువీకరణ పత్రం,అలాగే అపర్ ఐడి, పెన్ ఐడి వంటి అవసరమైన వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 75 శాతం, పట్టణ ప్రాంత విద్యార్థులకు 25 శాతం సీట్లుకేటాయించబడతాయని,అలాగే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, బాలికలు, దివ్యాం గులకు ప్రభుత్వ నిబంధ నల ప్రకారం రిజర్వేషన్లు అమలులో ఉంటాయని తెలిపారు.అర్హులైన విద్యా ర్థులు, వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకుని జూలై 31లోగా అధికారిక వెబ్‌సైట్ https://navodaya.gov.in లేదా https://cbseitms.rcil.gov.in/nvs ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు అర్హులైన ప్రతి విద్యార్థికి ఈ సమాచారాన్ని చేరవేసి, దరఖాస్తు ప్రక్రియలో అవసరమైన సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ అరుదైన అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకుని జవ హర్ నవోదయ విద్యాల యంలో ప్రవేశం పొందేందు కు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అనంత రం ఇందుకు సంబంధించిన బ్రోచర్ను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.

## హనుమకొండలో రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ అకాడమీ ఎంపికలు, అర్హులైన క్రీడాకారులకు పిలుపు

**గద్వాల నడిగడ్డ, జులై 23(జనంసాక్షి);**
జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన అర్హులైన యువ క్రీడాకారులతో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ అకాడమీ ఎంపికల ప్రక్రియలో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖాధికారి టి. రామలింగేశ్వర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. అథ్లెటిక్స్, జిమ్నా స్టిక్స్, హ్యాండ్‌బాల్, స్విమ్మింగ్, రెజ్లింగ్ విభాగాలకు సంబంధించిన అకాడమీ ఎంపిక పరీక్షలు ఈ నెల 27, 28 తేదీలలో హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించబడనున్నా యని తెలిపారు. ఎంపిక పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు పై తేదీలలో ఉదయం 7:30 గంటలకు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని, ఎంపిక పరీక్షలు ఉదయం 8:00 గంటలకు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.
అభ్యర్థులు కింది ధ్రువపత్రాలు ఆధార్ కార్డు,జనన ధ్రువీకరణ పత్రం, ఇటీవలి పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, క్రీడా విజయాలకు సంబంధించిన ధ్రువపత్రాలు ఎంపికకు అవసరమైన ఇతర సంబంధిత ధ్రువపత్రాలు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు.
ఎంపిక పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు టీఏ,డీఏ చెల్లించబడదని తెలిపారు. మరిన్ని వివరాల కోసం సెల్ నంబర్: 9885479896 సంప్రదించవచ్చని తెలిపారు.

# బాలభవన్‌లో 'సర్' ప్రక్రియను పరిశీలించిన మాజీ మంత్రి

- 100 శాతం అర్హులైన ఓటర్ల నమోదు కోసం అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి
- ప్రజలకు అందుబాటులో ఉంటూ కృషి చేస్తున్న కౌన్సిలర్ ఏర్వ. అరుణ శ్రీనివాసులను అభినందించిన మాజీ మంత్రి



**వనపర్తి రూరల్, జూలై 23, (జనంసాక్షి):** వనపర్తి పట్టణంలోని 22వ వార్డు బాలభవన్‌లో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియను మాజీ వ్యవసాయ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల నమోదు, దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలో సర్ ప్రక్రియ ఆశించిన స్థాయిలో వేగంగా సాగడం లేదని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అర్హులైన ప్రతి ఓటరు తుది జాబితాలో చోటు దక్కేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సులభంగా నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. 22వ వార్డు కౌన్సిలర్ ఏర్వ. అరుణ శ్రీనివాసులు సర్ ప్రక్రియ ప్రారంభమైన నాటి నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఓటర్లకు అవసరమైన సహాయం అందిస్తూ, నమోదు ప్రక్రియ సజావుగా జరిగేలా చేస్తున్న కృషిని నిరంజన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా పట్టణంలోని అన్ని వార్డుల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఓటరు పేరు తుది జాబితాలో ఉండేలా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల అశోక్, జోహెబ్ హుస్సేన్, హేమంత్ ముదిరాజ్, చిట్యాల రాము, లక్ష్మణ్ గౌడ్ బ్రదర్స్, క్రాంతి, గౌనికాడి యాదయ్య, యూసుఫ్, హరీఫ్, బీఎల్‌ఓ ఖాతున్, అంగన్‌వాడీ టీచర్ ఈశ్వరమ్మ, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఆరుతడి పంటల సాగువైపు మళ్లాలి

- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్

శ్రీరంగాపూర్, జూలై 23 (జనంసాక్షి): ఎల్‌నినో పరిస్థితుల ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు సన్నద్ధత చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ పెబ్బేరు మండలంలోని శాఖాపురం (వై) గ్రామం, శ్రీరంగాపూర్ మండలంలోని శ్రీరంగాపూర్ గ్రామ రైతు వేదికలో నిర్వహించిన ఎల్‌నినో అవగాహన మరియు సన్నద్ధత కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు వర్షాధార పంటల సాగును తగ్గించి, ఆరుతడి పంటల సాగు వైపు మళ్లాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతులు వరి, చెరకు వంటి అధిక నీటి అవసరమున్న పంటల సాగును తగ్గించి, ఆరుతడి పంటలు మరియు ఆయిల్ పామ్ తోటల సాగు వైపు మళ్లాలని సూచించారు.

ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా తాగునీటి నిర్వహణ, భూగర్భ జలాల సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, నీటి వనరుల సమర్థ వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు.



ప్రజల్లో ఎల్‌నినో ప్రభావంపై విస్తృత అవగాహన కల్పిస్తూ, ముందస్తు చర్యలను గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు.

అలాగే అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో శ్రీరంగాపురం సర్పంచ్ మద్దిలేటి, వ్యవసాయ అధికారులు హైమావతి, ఆయా మండలాల ఎంపీడీఓలు సునీత, వ్యవసాయ విస్తరణ అధికారులు హైమావతి, (ఏఈవోలు), గ్రామ సర్పంచ్‌లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత ఎవరిది?

- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి
- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న బీజేపీ ప్రభుత్వం: కాంగ్రెస్ నేతలు

మిడ్జిల్, జూలై 23 (జనంసాక్షి): దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసిన నీట్ పేపర్ లీకేజీ ఘటనకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. టీపీసీసీ పిలుపు మేరకు, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి ఆదేశాలపై మిడ్జిల్ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, యువజన, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వైద్య విద్యలో ప్రవేశం కోసం విద్యార్థులు ఎన్నో సంవత్సరాలు శ్రమిస్తున్నప్పటికీ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు నష్టపోయారని ఆరోపించారు. పేపర్ లీకేజీ ఘటనపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నప్పటికీ ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వలేకపోయిందని విమర్శించారు.

నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం,



భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని కోరారు. ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలిపిన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జ్ చేసి అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును అణచివేయడం సరైంది కాదన్నారు.

నీట్ ఘటనతో నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయాలని, దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పరీక్షల వ్యవస్థను ప్రక్షాళన చేయాలని, నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వారి తరఫున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, యువజన, మహిళా నాయకులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమమే బీఎంఎస్ ప్రధాన ధ్యేయం

- మెదక్ జిల్లా అధ్యక్షులు వడ్ల నర్సింలు

కొల్చారం, జూలై 23(జనంసాక్షి):

కార్మిక సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) పనిచేస్తుందని మెదక్ జిల్లా అధ్యక్షులు వడ్ల నర్సింలు అన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని లేబర్ అడ్డాలో బీఎంఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి వడ్ల నర్సింలు మాట్లాడుతూ.. భారతీయ మజ్దూర్ సంఘ్ దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా గుర్తింపు పొందిందన్నారు. రాజకీయాలకు అతీతంగా కేవలం కార్మికుల సంక్షేమం, హక్కుల సాధనే ధ్యేయంగా బీఎంఎస్ పనిచేస్తుందని తెలిపారు. దేశభక్తితో కూడిన కార్మికోద్యమమే బీఎంఎస్ ప్రధాన సిద్ధాంతమని, కార్మిక హక్కుల సాధన కోసం పోరాడుతున్నప్పటికీ దేశ ప్రయోజనాలను ఎప్పుడూ విస్మరించకూడదనేది సంస్థ మూల సిద్ధాంతమని పేర్కొన్నారు.

దేశం అభివృద్ధి చెందితేనే కార్మికులు అభివృద్ధి చెందుతారనే భావనతో బీఎంఎస్ పనిచేస్తుందని తెలిపారు. యాజమాన్యం, కార్మికుల మధ్య సత్సంబంధాలను నెలకొల్పుతూ, సమస్యలను కేవలం సమ్మెలు, ఆందోళనల ద్వారా కాకుండా చర్చల ద్వారా పరిష్కరించేందుకు బీఎంఎస్ వారధిగా వ్యవహరిస్తుందని అన్నారు.

లేబర్ అడ్డాలో దినసరి కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, వివిధ



రంగాలకు చెందిన కార్మికులు ఎదుర్కొంటున్న వేతన సమస్యలు, పనిస్థలాల్లో ఎదురవుతున్న ఇబ్బందులు తదితర అంశాలపై చర్చించారు. అర్హులైన ప్రతి కార్మికుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీమా సౌకర్యాలు, పెన్షన్ తదితర ప్రయోజనాలు అందేలా చేయడంలో బీఎంఎస్ ముందుంటుందని స్పష్టం చేశారు.

'విభజించి పాలించు' ధోరణికి వ్యతిరేకంగా కార్మికులంతా సంఘటితమై తమ హక్కుల కోసం శాంతియుత మార్గంలో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంజీవులు, ఈశ్వర్ గౌడ్, దుర్గేష్ గౌడ్, ఎస్‌సీహెచ్ రాము, కుమారస్వామి, సీహెచ్ లక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ, అమిత్ షా దిష్టిబొమ్మల దహనం

- నీట్ ప్రశ్నపత్రం లీకేజీ, కాంగ్రెస్ నేతల అరెస్టులకు నిరసన
- ఉప్పునుంతలలో కాంగ్రెస్ పార్టీ ఆందోళన



ఉప్పునుంతల, జూలై 23 (జనంసాక్షి): నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఘటనతో పాటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మరియు ఇతర కాంగ్రెస్ సీనియర్ నేతల అరెస్టులను నిరసిస్తూ ఉప్పునుంతల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఆందోళన నిర్వహించారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు, టీపీసీసీ ఉపాధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు పోచమ్మ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ల దిష్టి బొమ్మలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కర్నె లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ టిప్పర్తి అరుణ నరసింహారెడ్డి సర్పంచ్ చింగాల్ల శ్రీనివాసులు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మెడమోని భాస్కర్, మండల యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జి అంతటి శేఖర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రత్లావత్ కృష్ణ, బొల్లె లక్ష్మయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అచ్యుతరెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పై కాంగ్రెస్ గ్రూపుల వేర్వేరు నిరసనలు

తూప్రాన్, జూలై 23(జనంసాక్షి): నీట్ పరీక్ష పత్రం లీకేజీ పై కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మీద తూప్రాన్ మండలంలో కాంగ్రెస్ రెండు గ్రూపులు వేరువేరుగా నిరసన కార్యక్రమం చేపట్టారు రాష్ట్ర సర్పంచ్ ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు 10 సంవత్సరాల బిజీ పాలనలో 20 సార్లు నీటు ప్రశ్న పత్రం లీకైన ఏ ఒక్కరిపై చర్యలు తీసుకోలేదని విమర్శించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు భాస్కర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి పట్టణ అధ్యక్షులు గరిగి నర్సింగరావు నాయకులు ఉమర్ జావేద్ పాషా సర్పంచులు పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గజ్వేల్ ఇంచార్జి తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు నీట్ ప్రశ్నపత్రం లీకేజీ చేసిన వారిపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు నీట్ ప్రశ్నపత్రం 10 సంవత్సరాలలో 20 సార్లు లీక్ చేసిన ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు చిన్న మధ్య తరగతి విద్యార్థులు వారి ఆశలు నీరుగార్చిందని నీట్ లీకేజీ కి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాచారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ రవీందర్ గుప్తా జిల్లా నాయకులు విట్టల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు జింక మల్లేష్ పట్టణ పార్టీ అధ్యక్షులు భగవాన్ రెడ్డి మనోహరాబాద్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వెంకటేష్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యతోనే ఉన్నత భవిష్యత్తు సాధ్యం.. ఎంఈఓ తారాసింగ్

నర్సాపూర్, జూలై 23 (జనంసాక్షి): ప్రతి చిన్నారికి విద్య ప్రాథమిక హక్కు అని, విద్య ద్వారానే వ్యక్తిత్వ వికాసంతో పాటు ఉన్నత భవిష్యత్తు సాధ్యమవుతుందని ఎంఈఓ తారా సింగ్ పేర్కొన్నారు. జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, మెదక్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు నర్సాపూర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 'విద్య యొక్క ప్రాముఖ్యత' అంశంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్, న్యాయమూర్తి ఎం. హేమలత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల విద్యాధికారి డి. తారాసింగ్, ఎస్ఐ కృష్ణ, లీగల్ సర్వీస్ న్యాయవాది కాట్రోత్ రాజు నాయక్, న్యాయవాది మధుశ్రీ శర్మ, ప్రధానోపాధ్యాయులు సామ్య నాయక్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా అభ్యసించి విజ్ఞానవంతులుగా ఎదగాలని సూచించారు. విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని, చదువుతోనే సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించవచ్చని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకమని వివరించారు. ఈ సందర్భంగా విద్యా హక్కు, బాలల హక్కులు, రాజ్యాంగం కల్పించిన అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, ఉపాధ్యాయులు బాలకృష్ణ, రమేష్ రాజ్, శ్రీనివాస్, లీగల్ సర్వీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

